


## పామ్ ఆయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టండి

గోద్రెజ్ కంపెనీ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు


9వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
గురువారం 05, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# హడలెత్తించిన.. భూకంపం

## ములుగుకి తూర్పుఉత్తర దిక్కులో పుట్టిన ప్రకంపనలు




- 6.2 మైళ్ల లోతు నుంచి విపత్తు
- 251 కిలోమీటర్ల రేడియస్‌లో అలజడి
- నాలుగు రాష్ట్రాలను కుదిపిన షాక్స్
- రిక్టర్‌స్కేల్‌పై 5.3 గా నమోదు
- ఖమ్మం జిల్లాలో 56 ఏళ్ళ తర్వాత మళ్ళీ ఇదే
- గోదావరి బేసిన్ ప్రాంతమంతా కదిలింది
- భయపడాల్సిన అవసరం లేదన్న శాస్త్రవేత్తలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

బుధవారం నాటి భూకంపం జనాన్ని పరుగులు పెట్టించింది. సహజంగా తరచూ ఈ అనుభవాలున్న ప్రాంతవాసులు ఇలాంటిదానికి పెద్దగా కలవరపడరు. కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వారు మాత్రం బెంబేలెత్తిపోయారు. మునుపెన్నడూ ఈలాంటి పరిస్థితి ఇక్కడ లేకపోవడమే అందుకు కారణం. సరిగ్గా ఉదయం 7.26 నిముషాలకు

2లో..



# ప్రభుత్వ వైద్యులు.. ప్రయివేట్ సేవలు

## సర్కార్ సేవలకు ఎగనామం

- కాసుల కక్కుర్తి కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో తిష్ట
- తీరు మారని ప్రభుత్వ డాక్టర్ల పనితీరు
- రెండు వైపులా దండుకుంటున్న డాక్టర్లు

ఖమ్మం, ప్రభాతవార్త:

ప్రభుత్వ డాక్టర్లుగా విధులు నిర్వహించాల్సిన కొందరు వైద్యులు, తమ విధులకు ఎగనామం పెట్టి ప్రైవేట్ ఆస్పత్రిలో తిష్టవేసి అందిన కాడికి దండుకుంటున్నారు కొందరు వైద్యులు. ప్రభుత్వ ఖజానాకు భారంగా మారిన ఇటువంటి డాక్టర్ల పనితీరు ప్రస్తుతం విమర్శలకు తావిస్తున్నాయి. జిల్లాలోని పలు పిహెచ్‌సిలలో విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ డాక్టర్లు వారి సేవలు ప్రజలకు సక్రమంగా అందించేందుకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, రోగులకు అందుబాటులో లేకుండా ఖమ్మంలో ప్రైవేట్‌ఆస్పత్రుల్లో మేనేజ్‌మెంట్ క్రింద పనిచేస్తూ నెలవారి సొమ్ము పోగేసుకుంటున్నారు. ఇటు ప్రభుత్వం నెలనెలా లక్షలాది రూపాయలు జీతం రూపంలో బిల్లులు చెల్లిస్తుంది. అవి చాలవు అన్నట్లుగా ప్రైవేట్ ఆస్పత్రిల్లో తిష్ట వేసి

# నేడు సత్తుపల్లికి ఐదుగురు మంత్రులు రాక

- మెగా ఫుడ్ పార్క్‌ను ప్రారంభించనున్న మంత్రులు
- ఈ సారైనా ఈ పార్కు కల సాకారమయ్యేనా!




సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాత్‌వార్త

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 200 ఎకరాల భూ విస్తీర్ణంలో ప్రభుత్వం 66 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మెగా ఫుడ్స్ పార్కును గురువారం ఐదుగురు మంత్రులచే ప్రారంభించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో




## హడలెత్తించిన భూకంపం

**(మొదటి పేజీ తరువాయి..)**

అలజడి మొదలయింది. ఒక్కసారిగా భూమికంపించడంతో బెదిరిపోయారు. ప్రధానంగా అపార్ట్‌మెంట్లలో ఉన్నవారికి తీవ్రత ఎక్కువగా తెలిసింది. ఖమ్మం-భద్రాద్రి జిల్లాల్లోని దాదాపు అన్ని మండలాల్లో ప్రకంపనలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ప్రతీ మారుమూల నుంచీ రిపోర్టులు అందాయి. ముఖ్యంగా కూర్చుని ఉన్నవారికి భూంకంపం వచ్చినట్లు తెలిసిపోయింది. ఐతే ఇళ్ళలో ఆసమయంలో నిలుచున్నవారికి మాత్రం దీన్ని గుర్తించలేకపోవడం ఒక విశేషమైతే ఒకే ఊళ్ళో ఒకచోట తీవ్రంగానూ మరో చోట చాలా స్వల్పంగానూ కంపించింది.

**ములుగుకు సమీపంలో భూకంప కేంద్రం**

ములుగుకి తూర్పుఉత్తర దిక్కులో40కిలోమీటర్ల దూరంలో 6.2 మైళ్ళ లోతున ఈ భూకంపకేంద్రాన్ని కనుగొన్నట్లు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్ వెల్లడించారు. ఈ కేంద్రం నుంచి 251 కిలోమీటర్ల రేడియస్‌లోని చత్తీస్‌గడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లోని 41 పట్టణ, నగరాలకు ఇది వ్యాపించింది. ప్రధానంగా వీళ్ళు చెబుతున్న విషయాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. తాజా భూకంపం గోదావరి బేసిన్ పరిసరాల్లోనే ఎక్కువగా కేంద్రీకృతమైనట్లు గుర్తించారు. అందుకు కారణాలను గమనిస్తే వందలకిలోమీటర్లు ప్రయాణిస్తున్న గోదావరి నదిలో అనేక ప్రాంతాల్లో నదీ గర్భం భారీగా చీలికలకతో ఉన్నదని వెల్లడించారు. దీన్ని "రిఫ్ట్‌బేసిన్" అని పేర్కొన్నారు. అందుకే రివర్‌సరౌండింగ్స్ భూకంపాలకు అవకాశాలిస్తాయని నగేష్ చెప్పినట్లు దేశంలోని అనేక ప్రధాన పత్రికలు, వెబ్‌సైట్లు బుధవారం వివరించాయి.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 56ఏళ్ళ తరువాత**

వాస్తవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులకు భూకంపాలంటే ఏంటో తెలియదు. ఎప్పుడో 05.07.1969లో భద్రాచలంలో వచ్చినట్లు, అప్పుడు దీని తీవ్రత రిక్టర్‌స్కేల్‌మీద 5.7 గా నమోదైనట్లు చరిత్ర చెబుతున్నది. మళ్ళీ ఇన్నేళ్ళకు ఇప్పుడు ఇలా 5.3 గా కంపించింది. 1983లో మేడ్చల్‌లో 4.8, 2021లో పులిచిఇంతల లో 4.6 గా భూకంపం సంభవించింది. తెలుగు రాష్ట్రాలకు మళ్లీ 56ఏళ్లకు ఇలాంటిది ఎదురైంది. కాగా ఇది చాలా స్వల్పమని, భయపడాల్సిన పనిలేదని శాస్త్రవేత్తలు ధైర్యం చెబుతున్నారు.

# ప్రభుత్వ వైద్యులు - ప్రైవేట్ సేవలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అక్కడ కూడా రెండు చేతులా సొమ్ము పోగేసుకుంటున్నారు కొందరు వైద్యులు. రోగులకు తమ అమూల్యమైన సేవలు అందిస్తున్నామని పైకి ప్రసంగాలు దంచికొడుతుంటారు. కానీ వారి పనితీరు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రుల పైనే వారి ద్యాసంతా ఉంటుంది. మధ్యాహ్నం 2గంటల వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో లేదా వారు విధులు నిర్వహించాల్సిన పిహెచ్‌సిలలో డ్యూటీ నిర్వహించాల్సి ఉండగా చుట్టపు చూపు మాదిరిగా వచ్చి తోటి వారిని పలకరించి క్షణంలో అక్కడనుంచి మాయమై ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రత్యక్షమవుతున్నారు. రెండు చేతల సొమ్ము సంపాదిస్తూ ప్రభుత్వానికి భారంగా మారారు అనడంలో సందేహం లేదు.

**- పేరుకే ప్రభుత్వ డాక్టర్లు -**

పిహెచ్‌సిలలో డాక్టర్లుగా విధులు నిర్వహించాల్సిన కొందరు వైద్యులు తమ విధులకు ఎగనామం పెట్టి వారి క్రింద కొంత మంది సిబ్బందిని నియమించుకొని వారి ద్వారా వైద్యసేవలు నడుపుతూ ప్రైవేట్‌ఆస్పత్రుల్లో కాసుల కక్కుర్తి కోసం అక్కడ వారి సేవలు ప్రైవేట్‌గా అందిస్తున్నారు. ఇటీవల గత కలెక్టర్ తిరుమలాయపాలెం మండలంలోని పిహెచ్‌సిని తనిఖీ చేశారు. అక్కడ పిహెచ్‌సిలో కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నప్పటికి అక్కడ పనిచేస్తున్న వైద్యులకు మాత్రం వారి పనితీరులో మార్పు రావడం లేదని ప్రజలు ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు వైద్యఆరోగ్యశాఖ అధికారులకు పలు ఫిర్యాదులు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు ప్రైవేట్‌ఆస్పత్రుల్లో కొలువు తీరి రెండు చేతల దండుకుంటున్న వైనంపై ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న కలెక్టర్‌కూడా ఈ పిహెచ్‌సిపై తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేసినా కూడా వారిలో మార్పు రావడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు ఇక్కడ పనిచేస్తున్న వైద్యుల తీరుపై ఒక కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామీణ మారుమూల ప్రాంతంలో ఉండే పేద మద్యతరగతి ప్రజలు వైద్యంకోసం వచ్చినప్పుడు డాక్టర్లు అందుబాటులో లేకపోవడం క్రింద స్థాయి సిబ్బంది అన్నిరకాల వైద్య సేవలు వారికి తోచింది చేసి వారి చేతిలో కొన్ని మందు బిల్లలు ఇప్పించి చేతులు దులుపుకుంటున్న పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీ సమయంలో ఎలాపాలా లేదు. ఇష్టానుసారంగా రావడం తిరిగి అదే స్పీడుతో వెళ్లిపోవడం వంటి ఘటనలు నిత్యకృత్యంగామారాయి. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల సామాన్య మద్యతరగతిప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని డ్యూటీ సమయంలో ఖచ్చితంగా ఆస్పత్రిల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సంబంధిత అధికారులకు మంత్రులకు ఫిర్యాదులు చేయడం విశేషం.

**- డబ్బుకు దాసోహం -**

డాక్టర్లంటే దేవునితో సమానమని రోగులు భావిస్తుంటారు. ఏదైనా ఆనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆ సమస్యకు పరిష్కార మార్గంగా సరైన వైద్యం అందించి ఆరోగ్యం మంచిగా కుదుటపడిందంటే దానికి డాక్టర్లే కారణమని భావించి వారిని దేవునితో సమానంగా భావిస్తారు. కానీ కొందరు డాక్టర్లు మాత్రం కాసుల కక్కుర్తికోసం ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నట్లు పైకి హడావుడి చేసి వెనువెంటనే అక్కడనుంచి నిష్కమించి ప్రైవేట్ ఆస్పత్రుల్లో తమ సేవలు కాసులకోసం అందిస్తున్న తీరు విమర్శలకు తావిస్తున్నాయి. అటువంటి వారిని దేవునితో పోల్చాలంటే కొంత కష్టంగానే ఉంటుంది. పేదలకు వైద్యసేవలు చేయడం వల్ల కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది కానీ పేదలకు వైద్య సేవలు చేయకుండా నెలసరి జీతాలు తీసుకుంటూ ప్రైవేట్‌గా తమ సేవలను కాసుల కోసం అందిస్తున్న తీరు బాధాకరంగా చెప్పుకోవచ్చు. ఉన్నతాధికారులు ఇటువంటి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలంటే అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. కొందరు వైద్యులు పైరవీలు సాగిస్తూ రాజకీయనాయకుల మాదిరిగా ఉన్నతాధికారులనే బెదిరింపు దోరణికి దిగుతున్నారనే ఆపవాదు కూడా ఉంది. సమయపాలన అనేది మా ఇష్టం అనే కోవలో ఆచరిస్తున్నారు. ఎప్పుడు రావాలో ఎప్పుడు పోవాలో అంతా వారిష్టంగానే మారింది. అటువంటి వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రికరించి డ్యూటీ చేయని డాక్టర్లు, సిబ్బందిపై నిఘాఉంచి బయోమెట్రిక్ హాజరు నమోదు అయ్యే విధంగా చూసి మాట వినని వారిపై వేటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. డ్యూటీ సమయంలో ఖచ్చితంగా వైద్యులు తమ సేవలు అందించే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నేడు సత్తుపల్లికి ఐదుగురు మంత్రులు రాక

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ మెగా ఫుడ్ పార్కు ను శంకుస్థాపన చేయడం జరిగింది .అప్పటినుండి ఈ పార్క్ పనులు ఆగుతూ సాగుతూ నత్తతో పోటీ పడుతూ వచ్చింది .పూర్తి వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో మామిడి జీడి అరటి మొక్కజొన్న తదితర పంటలు విస్తీర్ణంగా సాగు చేయడంతో ఈ ప్రాంతంలో మెగా ఫుడ్ పార్క్ లాభదాయకంగా ఉంటుందని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఫుడ్ పార్కులో కోల్డ్ స్టోరేజీ హెర్ హౌస్, ప్యాక్ హౌస్ ,పరిపాలన భవనం,స్టాండర్డ్ డిజైన్ సెట్స్, రిఫైనింగసాంబర్, సి టి పి ప్లాంట్ ,మంచినీటి ట్యాంకు సంపు, తదితర వాటినే నిర్మించడం జరిగింది. 2018 లో నాటి టిఆర్ఎస్ పాలనలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఫుడ్ పార్కులో కొన్ని యూనిట్స్ ప్రారంభించి ఈ మెగా ఫుడ్ పార్క్ లోకి పెద్దకంపెనీలు వస్తాయని తద్వారా రైతాంగానికి యువతే యువకులకు ఉపాధి కలుగుతుందని ఈ ప్రాంతానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని నాడు కేటీఆర్ హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు ఈ ఫుడ్ పార్కులోకి ఒక్క కంపెనీ కూడా వచ్చి నా దాఖలాలు లేవు. మరలా ఈ ఫుడ్ పార్కు ఆరేళ్ల తర్వాత పాలకులకు గుర్తుకు రావటంతో గురువారం నాడు రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ సిని ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లతోపాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు లాచే ఈ ఫుడ్ పార్కు ప్రారంభించనున్నారు రూ 66 కోట్ల రూపాయలు హెచ్చించి నిర్మించిన మూల నాపడ్డ ఈ ఫుట్ పార్కు నేడు అయిదుగురు మంత్రులు చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దృష్ట్యా ఈరోజు నుండైనా ఈ ఫుడ్ పార్క్ మీద ఈ ప్రాంత రైతాంగం యువతి యువకులు పెట్టుకున్నా ఆశలు నెర వేరు తాయో లేదో వేచి చూద్దాం. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడాది కాలం దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ బహిరంగ సభ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ బహిరంగ సభకు పై ఐదుగురు మంత్రులు హాజరవనున్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి నుండి గురువారం ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో ఒంటి గంట నుంచి పెద్ద ఎత్తున కార్లో మోటర్ సైకిల్ ర్యాలీతో విజయోత్సవ బహిరంగ సభ ప్రదేశం వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీతో సభాస్థలకి రెండు గంటలకే చేరుకోనున్నారు ఈ విజయోత్సవ పాలన బహిరంగ సభకు పెద్ద ఎత్తున టీజీఐఐసీ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ సి ఈ శ్యామ్ సుందర్ జోనల్ మేనేజర్లు మహేశ్వర్ అజ్మీర స్వామి కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది

# ట్రాఫిక్ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలి

**ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సాంబ**

**శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులచే**

**ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు**

**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**
వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఖమ్మం ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సాంబ అన్నారు. బుధవారం స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులతో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. పెరుగుతున్న



వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించరాదన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, హెల్మెట్ లేకుండా నడిపే వాహదారులపై చర్యలుంటాయన్నారు. పార్కింగ్ చేసేటప్పుడు ఒకే వరుస పద్ధతి పాటించాలని ఆయన సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలుంటాయని,సరైన దృవ పత్రాలు, లైసెన్స్‌లేకుండా వాహనాలు నడిపినట్లయితే జరిమానా విధించడంతో బాటు వాహనాలను సీజ్ చేయడం కూడా జరుగుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులు వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. తరువాత ర్యాలీని చేపట్టి హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు గులాబి పువ్వును ఇచ్చిట్రాఫిక్ నిబంధనలను వివరించారు. శ్రీ చైతన్యవిద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాల గురించి ఇతరులకు వివరించడం సామాజిక బాధ్యత అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ యస్.ఐ.వెంకన్న, డిజియం చేతన్‌మాథుర్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్ శర్మ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్, రామకృష్ణరెడ్డి, డిన్స్ రాజశేఖర రెడ్డి, కెవిఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

### - ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

*మంచుపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్నలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వాములను చేయాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చుంచుపల్లి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి మాట్లాడుతూ... 2023 అసెంబ్లీ ఎన్నికలు మొదలు సింగరేణి ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటనేది బీఆర్ఎస్, బీజేపీ లకు రుచి చూపించి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు తిరుగులేదని చాటి చెప్పామని రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో అదే జోష్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి తెలియ చెప్పి స్థానిక ఎన్నికల్లో క్లిన్ స్విప్ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెంట్రల్ కమిటీ సభ్యులు వైశ్రీనివాస్ రెడ్డి, పెద్దబాబు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్, పూనెం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పరంజ్యోతి, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మాజీ ఎంపీపీ బానోత్ కేస్లీ, గొల్ల శ్రీను, పెనగడప నాగరాజు, కనకరాజు, సునీల్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్ నాయక్, వెంకన్న, మండల నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన వైరా ఏసిపి





*తల్లాడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను వైరా ఏసిపి ఎంఏ. రెహమాన్ తనిఖీ చేశారు. ప్రతి ఏడాది నిర్వహించే వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్‌ను తనిఖీ చేయడం కోసం వచ్చిన ఏసిపి రెహమాన్‌కు ఎస్సై బి. కొండలరావు ఆధ్వర్యంలో సిబ్బంది మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం వైరా ఏసిపి, వైరా సిఐ ఎన్. సాగర్‌తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయి.. ఎంత మందిని అరెస్ట్ చేశారు.. పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయి.. మండలంలో రౌడీ షీటర్ల వివరాలు.. ప్రస్తుతం వారు ఏం చేస్తున్నారు.. వారి వ్యవహార శైలిలో మార్పు వస్తున్నాయా.. అనే వివరాలను ఏసిపి ఎస్సై కొండలరావును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారు.. వారికి న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.. అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పోలీస్‌స్టేషన్‌కు ముగ్గురు నూతన కానిస్టేబుళ్ళు బాధ్యతలు స్వీకరించగా వారికి విధి నిర్వహణలో ఎలా ఉండాలో వివరిస్తూ పోలీస్‌ల ప్రతిష్ఠ పెరిగేలా విధులు నిర్వహించమని కోరారు. పోలీస్‌ల పనితీరుపై ఏసిపి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మట్టా



*తల్లాడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

కుర్నవల్లి గ్రామంలో అయ్యప్ప మాల ధరించిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నెం కోటిరెడ్డి ఇరుముడి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ధర్మకర్తల మండలి చైర్మన్ కోటిరెడ్డి దయానంద్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పెల్ల రామారావుస్వామిను కూడా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు, కాపా సుధాకర్, రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కటికి కిరణ్, పొన్నం కృష్ణయ్య, పోతురాజు కోటయ్య పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన వర్గీస్




*రుద్రంపూర్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

35 దేశాల ఉన్న మాంట్‌ఫోర్ట్ బ్రదర్స్ విద్యాసంస్థలన్నిటికీ అసిస్టెంట్ జనరల్ అయిన రెవరెండ్ బ్రదర్ వర్గీస్ మండపత్తిల్ రోమ్ నుంచి హైదరాబాద్ ప్రొవెన్షనల్ సుపీరియర్ రెవరెండ్ బ్రదర్ షైన్




ఎలెక్స్‌లు బుధవారం స్థానిక రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. బ్రదర్ వర్గీస్ మండపత్తిల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం స్కూల్ యాజమాన్యం తరపున వారిని సత్కరించారు. ఈ విద్యా సంవత్సరానికి 1 నుంచి 10వ తరగతి వరకు క్లాస్ టాపర్‌గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జి రెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ మండల నాయకుడిగా శ్రీకాంత్

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో గత మూడు నెలల కిందట యువజన కాంగ్రెస్ ఓటింగ్ల ప్రక్రియ జరిగింది. ఇందులో భాగంగా సుజాతనగర్ మండల యూత్ కాంగ్రెస్ యువజన నాయకుడుగా సుమారు పదిమంది బరిలో దిగి పోటీ చేయడం జరిగింది. అందులో బేతంపూడి గ్రామపంచాయతీ నాణ్యతండా గ్రామానికి చెందిన వాంకుడోత్ శ్రీకాంత్ 478 ఓట్లు భారీ మెజారిటీ తో గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... నన్ను మంచి మెజారిటీతో గెలిపించి సుజాతనగర్ మండల యువజన నాయకుడుగా ఎన్నుకున్న ప్రతి ఒక్క యువకులకు మరియు కాంగ్రెస్ నాయకులు శ్రేణులకు మరియు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ లోకదాలత్ లో కాంపౌండబుల్ కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలి

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

ఈనెల 14వ తేదీన జరగబోయే జాతీయ లోకదాలత్ లో కాంపౌండబుల్ కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించాలని న్యాయమూర్తి కే. సాయిశ్రీ పోలీస్ అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులోని రెండవ అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ లో పోలీస్ స్టేషన్ల వారీగా వివిధపెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయని ఎన్ని కాంపౌండబుల్ కేసులు, రాజీకి అనుకూలమైన ఎక్కువ కేసులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్లు ఎన్. లావణ్య, బి.విశ్వశాంతి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి.రమేష్ కుమార్, 3 టౌన్ ఎస్సైపి. కే. శివ ప్రసాద్, చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ ఆర్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎం. రవి కుమార్, ఎం.రమాదేవి, పి. ప్రసాద్, కే. సుమన్ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు తదితరులు హాజరయ్యారు.

## నేరాలు-దారుణాలు

## భట్టి సతీమణి మల్లు నందిని పుట్టినరోజు వేడుకలు

*కారేపల్లి డిసెంబర్4 ప్రభాతవార్త*

బుధ వారం మండల కేంద్రమైన కారేపల్లి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ విక్రమార్క ఆశయాల అందిపుచ్చుకున్న నందిని విశేషమైన సేవ కార్యక్రమాలతో అంతులేని ప్రజాదరణ పొందారన్నారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉప అధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు సురేందర్ మనియర్, భానోత్ హిరాలాల్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు, మెదరి టోనీ, పోలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, తాజుద్దీన్, ఎండి యాకూబ్ అలీ, మజీద్ పాషా, ఎండి అనీఫ్, శంషుద్దీన్, భూక్యా రంజిత్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

ప్రజా విజయోత్సవాల అభివృద్ధి పనుల జాతరలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో మండలంలో పలు గ్రామాల్లో రూ.6.80కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను జారె ప్రారంభించారు. అదే విధంగా 85 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను,



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను జారె చేతుల మీదుగా అందజేశారు. రూ.40లక్షలతో నిర్మించిన మండలంలోని రామన్నగూడెం, మల్లాయిగూడెం పంచాయతీ భవనాలను జారె ప్రారంభించారు. తిమ్మాపురంలో అటవీశాఖ ద్వారా నాటిన 50హెక్టార్లలో నూతన ప్లాంటేషన్‌ను జారె ప్రారంభించారు. కావిడగుండ్లలో పూర్తి వసతులతో నిర్మించిన అటవీబీట్ ఆఫీసర్ రెసిడెన్షియల్ క్వార్టర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దత్తత గ్రామమైన చెన్నాపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పెదవాగు ప్రాజెక్టును సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు సభను విజయవంతం చేయండి

*తల్లాడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం బుగ్గపాడులో గురువారం జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభలో తల్లాడ మండలం నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కలకొడిమ సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావులు విజ్ఞప్తి చేశారు. బుధవారం తల్లాడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల మేరకు బుగ్గపాడు లో జరిగే బహిరంగ సభలో ఐదుగురు మంత్రులు పాల్గొంటున్నారని, ఈ సభలో తల్లాడ మండలం నుండి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.






# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పొంగులేటి, తెల్లం ప్యానల్ విజయ బాహుట

## అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల్లో భద్రాచలం నియోజవర్గంలో పొంగులేటి, తెల్లం ప్యానెల్ విజయబాహుతా ఎగరవేసింది. బుధవారం విడుదలైన ఫలితాల ప్రకారం యూత్ కాంగ్రెస్ భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షుడిగా గాడి విజయ్ ఎన్నికవ్వగా, భద్రాచలం మండల అధ్యక్షుడిగా ఆకుల వెంకట్, మండల జనరల్ సెక్రటరీగా మాచినేని భానులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. శాలువాలతో సత్కరించారు. యూత్ ను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ... బాధ్యతగల పదవి ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ యువకులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతకు శక్తివంతన లేకుండా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పలువురు కాంగ్రెస్ నేతలు అభినందించారు.

# దుమ్ముగూడెం మండలంలో భూ ప్రకంపనలు

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండలంలో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు వచ్చాయి ఉదయం 7. 27 నిమిషాలకు భూ ప్రకంపనలు సుమారు మూడు నుండి నాలుగు సెకండ్ల పాటు రావడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఈ భూకంపం రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు ముఖ్యంగా రెండు అంతస్తులపైన నివసిస్తున్న ప్రజలు స్పష్టంగా ఈ భూప్రకంపనలు గుర్తించారు ఇళ్లలోని ఫ్యాన్లు గిన్నెలు ఊగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు ఈ భూ ప్రకంపనలు ఉదయం సంభవించడంతో చాలామంది ప్రజలు ప్రకంపనులను గమనించారు కొన్ని సెకన్ల పాటు సంభవించిన ఈ భూ ప్రకంపనలు శబ్దం తో పాటు వచ్చాయి ప్రజలు భూ ప్రకంపనలు వచ్చిన కొంతసేపటి తర్వాత భూకంపంగా భావించారు. దుమ్ముగూడెం మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాల్లో ఈ భూ ప్రకంపనలు వచ్చాయి కొంతమంది ఇళ్లలో కుర్చీలపై కూర్చున్నప్పుడు కుర్చీ ఊగుతున్నట్లు ద్విచక్ర వాహనదారులు వాహనం ఊగుతున్నట్లు అనిపించింది గతంలో ఎప్పుడూ కనివిని ఎరుగని రీతిలో భూమి కనిపించిందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.

# మైనారిటీల డిక్లరేషన్ ను విస్మరించడం బాధాకరం

*బూర్గంపహాడ్, డిసెంబర్ 4,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు మైనారిటీ డిక్లరేషన్ ఊసే లేదని టిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ నాయకులు షేక్ సుభాన్ అన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... ఇంతవరకు క్యాబినెట్లో మైనారిటీ మినిస్టర్ ను తీసుకోలేదు. గత కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీలకు పెద్దపీట వేసి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని అన్నారు.మైనారిటీ గురుకులాలు షాదీ ముబారక్ వంటి పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల డిక్లరేషన్ పేరుతో మోసం చేయటమే కాకుండా మైనారిటీల కోసం ఇంతవరకు ఏమీ చేయలేదు అని ఆయన అన్నారు.

# చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## అబూజ్ మఢ్ లో కొనసాగుతున్న కాల్పులు

## భారీగా మావోయిస్టుల మృతి..?

*చర్ల ప్రభాతవార్త,డిసెంబర్ :*

ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అబూజ్ మఢ్ ఆటవి ప్రాంతంలో భుదవారం భారీ ఎన్ కౌంటర్ జరిగిందని చత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు నారాయణపూర్ కొండగావ్ జిల్లాల డిఆర్జీ బలగాలు బిఎస్ ఎఫ్ అధ్వర్యంలో అబుజ్ మఢ్ ఆటవి ప్రాంతంలో జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులకు బలగాల మద్య భారీగా కాల్పులు జరిగాయి.కాల్పులు అడపాదడపా ఇంకా కొనసాగుతున్నందన పూర్తి వివరాలు తర్వాత తెలియజేస్తామని వెల్లడించారు.

# ఫారెస్ట్ అధికారి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త*



దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని పర్ణశాల సెక్షన్ సీతానగరం గ్రామంలో అటవీశాఖ నూతనంగా నిర్మించిన భవనాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ప్రారంభించారు తెలంగాణ ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ నూతన భవనాన్ని అటవీశాఖ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. దుమ్ముగూడెం రేంజ్ అధికారి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు కుంజ శ్రీనివాస్ మట్ట శివాజీ అన్నెం సత్యనారాయణ మూర్తి పలువురు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

*భద్రాచలం టౌన్ ప్రభాత వార్త :*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ,కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు, కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మందిని పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించుకుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. స్వరూప గౌతమి ,శ్రీప్రియ,ప్రదీప్,శ్రీను,రాజు, పృథ్వి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయ మానంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి శోభాయాత్ర శోభాయమానంగా బుధవారం జరిగింది. ముందుగా బ్రిడ్జి సమీపంలోనే హరిహర అయ్యప్ప స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకర్షణీయంగా అలంకరించిన రథంలో మణికంఠ స్వామిని ఆశీనులు చేశారు. మేళతాళాల నడుమ స్వామి వారి శోభాయాత్ర సాగింది. రథంలో వస్తున్న స్వామికి పలువురు భక్తులు నీరాజనం పలికారు. కన్నె స్వాములు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్వాముల భజన కీర్తనలతో పట్టణం మారుమ్రోగొంది. యశోద యాత్ర పట్టణ పురవీధుల మీదుగా గోదావరి నది వరకు సాగింది. గోదావరి వద్ద స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలను గురుస్వాములు చేపట్టారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

## బిజెపి నేత కుంజా ధర్మా

*భద్రాచలం అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*




భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమావేశం భద్రాచలం బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు (ధర్మా) ప్రసంగిస్తూ స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు, చేసిన హామీల అమలు అస్పష్టంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి వరదల వలన భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలు వరదముంపుకు గురవుతున్నాయని అక్కడ కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఇల్లు కట్టిస్తామన్నారని,ఆ హామీ అమలు కాలేదని గోదావరికి ఇరు ప్రక్కల కరకట్ట నిర్మాణం చేస్తాం అని రూ.1000 కోట్లు ప్రకటించారు.వాటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అదేవిధంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలుపుతామని అన్న హామీ ఇంతవరకు అమలు కాలేదని మండిపడ్డారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ఆరు అబద్దాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రేపటినుండి ప్రజా చైతన్య యాత్రలను, బైక్ ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎస్కే సమీరా, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాగంటి సోదరులు

## తండ్రికి తగ్గ తనయులు అంటూ పలువురు కితాబు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకిచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు,రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఇది గమనించిన పలువురు తండ్రికి తగ్గ తనయులు అంటూ కితాబులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికవర్గం తిరగబడితే పాలకులు మెడలు వంచక తప్పదు

## - పనిభద్రత, కనీస వేతనాల అమలు ప్రభుత్వాల బాధ్యత- సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, జనవరి 4 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచలో రాష్ట్ర స్థాయి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు డిసెంబర్ 4,5 తేదిలో రెండు రోజులపాటు జరిగే ప్రారంభ సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొని, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు. కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, కార్మికులు చైతన్యవంతులు కావాలని, 28082024న వేలు ముద్ర ద్వారా లేబర్ కార్డు ఇంప్లేషన్



తొలగించాలని, పాత పద్ధతిలో నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలని, తెలంగాణ స్టేట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) కు సంక్షేమ బోర్డులో ప్రాతినిధ్యం కల్పించాలని, ఒక శాతం ఉన్న సెస్ ను 2 శాతానికి పెంచాలని, 2019వరకు ఆఫ్ లైన్ లో ఉండటంవల్ల చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నిటినీ క్లియర్ చేయాలని, కార్మికుల సహాయం కోసంపెట్టుకున్న క్లైమ్ లు పరిష్కరించకుండా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, వీటన్నిటిని తరతగతిని పరిష్కరించి సహాయం అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్దాప్యం పెన్షన్ 3000 ఇవ్వాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ై సాబీర్ పాషా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గన్నారాపు రమేష్ ప్రధాన కార్యదర్శి మరగాని ప్రవీణ్ కుమార్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు ఎఐటీయుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు బి కే ఎం యూ జిల్లా అధ్యక్షుడు విశంషెట్టి పూర్ణ చందర్ రావు యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే కృష్ణ నాయకులు అన్నారావు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావ్ పున్నారావు కదారి రాములు జడి పోశం నూనె వెంకటస్వామి మల్లేష్ లావణ్య గోపీ కసర్ల రమరావు రఘు బాబు రమేష్ సీతారాములు రమణయ్య అనిల్ వినోద్ కుమార్తదితరులు పాల్గొన్నారు

# లెప్రసి పల్స్ పోలియో సర్వేల పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతే కొత్త సర్వేలు చేస్తాం

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్య అధికారులు బాలాజీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూన్నీ అధ్యక్షతన జరిగిన సభలోఅప్పారావు మాట్లాడుతూ... మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసి పల్స్ పోలియో డబ్బులు పూర్తిగా చెల్లించే అంతవరకు సర్వేలు చేయమని అన్నారు 2024 లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు చేసిన లెప్రిసి డబ్బులు 2024 లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినప్పటికీ నేటికీ ఆశలకు చెల్లించలేదు. ఈ అంశం పైన కమిషనర్ ఆఫీసులో సంబంధిత అధికారులు మా యూనియన్ అడగగా రెండు సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలం అయిందని సర్వేకు ముందే బడ్జెట్ రిలీజ్ చేస్తున్నామని తెలియజేస్తూ మాకు బడ్జెట్ వివరాలు తో కూడిన సంబంధిత ప్రొసిడింగ్



ఆర్డర్స్ అందజేశారు. మూడు సంవత్సరాలుగా సర్వే డబ్బులు చెల్లించకుండా మళ్ళీ కొత్త సర్వేలు చేయలని అధికారులు ఒత్తిడి చేస్తే పపోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లేప్రసి పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని ఈ ఎస్ ఐ పి ఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలనీ, గత 15 రోజుల సమ్మె హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్ టోలో పొందుపరిచిన హామీలు ఫిబ్రవరి 9న జులై 30న ఒక శాఖ కమిషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి అసలు చేస్తున్న వారితోషికం లేని పనులన్నీ తిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ ఆశా జిల్లా కార్యదర్శి ధనలక్ష్మి ఆశా జిల్లా నాయకులు జయ రుక్మిణి విజయ సుశీల భాగ్య చంద్రకళ కిరణ్ మై కిరణ్ మై హైమావతి చిన్న క్క తదితరులు పాల్గొన్నారు

# డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ను కొట్టిన వ్యక్తి కి జరిమానా

కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త: డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ కొట్టిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. 2023 జూలై 16 న కొత్తగూడెం త్రి టౌన్ కానిస్టేబుల్ కె.వేణుగోపాల్ అర్ధరాత్రి డ్యూటీ లో ఉండగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర టీఎస్ 285180 మోటార్ సైకిల్ మీద టేకులపల్లికి చెందిన మాలోత్ అశోక్ రాగా ఆపి బ్రీత్ అనలైజర్ ను పెట్టి ఊదమనగా అనగా అందుకు నిరాకరించి, కింద పడి వేసి కొట్టగా తలకు బలమైన గాయమై,కుడి చేతి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినది. వెంటనే కొత్తగూడెం త్రి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్.సోమేశ్వర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. మాలోతు అశోక్ పై నేరం రుజువు కాగా 4000/ రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పిడివిడి లక్ష్మి నిర్వహించగా, కొత్తగూడెం కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. కె. ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి.రవి లు సహకరించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కాంగ్రెస్ గ్యారంటీల గారడి మీద ఛార్జి షీట్ విడదల చేసిన పానిశెట్టి



పాల్వంచ టౌన్, జనవరి 4 - ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల మీద 6 అబద్దాలు ..66 మోసాలు మీద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఛార్జి షీట్ విడదల చెయ్యడం జరిగినది. ఛార్జి షీట్ విడుదల అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మరియు సభ్యత్వ జిల్లా కన్వీనర్ పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సంవత్సరం క్రితం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వందరోజుల్లో ఇచ్చిన హామీలు తీరుస్తాం అని ప్రజలను మభ్య పెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజలను మోసం చేసినది అన్నారు.ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత పేదల భూములు లాక్కునే పనిలో ఉందని అన్నారు.విద్యార్థుల కు నిరుద్యోగులకు పరీక్షా విషయం లో ఉద్యోగ కల్పన విషయంలో పూర్తిగా విఫలం అయినది అని అన్నారు. మహాలక్ష్మీ అని మహిళలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని మహిళలకు ప్రతి నెల ఇస్తానన్న 2500 జాడే లేదని అన్నారు. రైతులకు రాని భరోసా రెండు లక్షల ఋణ మాఫీ అరకొర చేసి ప్రచారం మాత్రం భారీ ఎత్తున చేసుకుంటున్న మాయ ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని అదేవిధంగా రైతు కూలీలకు 12000 భృతి వారికి 500 బోనస్ అమలులో పూర్తిగా విఫలం అని అన్నారు. వృద్ధులకు ప్రతి నెల 4000 పెన్షన్ ఇస్తానని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆస్పత్రులకు బకాయిలు చెల్లించలేని ప్రభుత్వం తద్వారా పేదలకు అందని ఉచిత వైద్య సహాయం అని అన్నారు.కెసిఆర్ హాయంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే రేవంత్ ప్రభుత్వం తలుపులు తెరిచిందని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం పరిస్థితి రెండిటికి చెడ్డ రేవు ల ఉంది పరిస్థితి ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని గెలిచిన సిపిఐ పార్టీ శాసన సభ్యులు వారి అనుచర ఘనం కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్గ పోరు తప్ప నియోజకవర్గ అభివృద్ధి పై పెద్ద దృష్టి లేదని అన్నారు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ రెండు పార్టీల నాయకులు పోటీ పడి పైరవీలు తప్ప ప్రజా సంక్షేమం అభివృద్ధి కి సంబందించిన విషయాలు గాలికి వదిలేసినారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,ఎస్సి మోర్చ నాయకులు కటికల రంజిత్, పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారావు లక్ష్మణ్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,కిషన్ మోర్చ మండల అధ్యక్షులు దాసరి రమేష్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్ ,మల్లెల శ్రీను, జలీల్, మాలోత్ మురళి, తోట శ్రీను,గార్లపాటి కిరణ్,తంబళ్ళ వెంకన్న,కాంద్రతి శ్రీను,వరక సత్యం,అఖిల్ లు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 14వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బత్తుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



*చుంచుపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:* ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ కూనంనేని సాంబశివరరావు గారి చేతుల మీదుగా ప్రారంబించటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తూన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు, కాంగ్రేస్ ప్రభుత్వం బాగ పనిచేస్తూందని అన్నారు, 6 గ్యారాంటిల అమలు జరుగుతుందని అన్నారు, కాంగ్రేస్ ప్రభుత్వం అధిక శాతం నిధులను రైతుల కోసమే ఖర్చు చేస్తూందని అన్నారు, అధికారులు, సొసైటి సిబ్బంది రైతులకు ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆదేశాలు జారిచేసినారు, తరువాత సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తెలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ల మరియు చాతకొండ మొదలగు ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు 45 లక్షల రుపాయలను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో ఏడీఏ యూ. నర్సింహరావు, చుంచుపల్లి మండల ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ పి కృష్ణ ,చుంచుపల్లి ఏవో బి రాజేశ్వరి, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, చుంచుపల్లి మండల ఎస్సై రవికూమార్, తదితర రైతులు పాల్గోన్నారు.

## ఘనంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వార్షికోత్సవం



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:* తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంగా జరిగినటువంటి సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్ తదితర సామాగ్రి, అటవీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన గ్రామాల్లో విలువైన, నాణ్యమైన బట్టలు సేకరించి ఇవ్వడం జరిగిందని, ఈ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా అసోసియేషన్ సభ్యులందరి సహకారంతో పుస్తక రూపంలో సావనీర్ ముద్రించడం జరిగింది అని తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగాసావనీర్ విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ... వయో వృద్ధులమని భావించకుండా ఆరోగ్యాలను కాపాడుకుంటూ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని కోరారు. అలాగే మన కొత్తగూడెం పట్టణంలో వృద్ధులకు అవసరమైన ఎలాంటి సౌకర్యాలు నైనా తెలియజేస్తే ఏర్పాటు చేయగలనని తెలియజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు నీరుకొండ హనుమంతరావు మాట్లాడుతూ... ఈ పది సంవత్సరాలలో భవన నిర్మాణానికి స్థల సేకరణ , నిధులు సమకూర్చుకోవడం,చేసిన అన్ని కార్యక్రమాలను వివరించారు. ఆరోగ్య రీత్యా హైద్రాబాదు కు వెళ్లినప్పటికీ మా కార్యవర్గం సేవా కార్యక్రమాలు చాలా బాగా నిర్వహిస్తూ రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో ఉన్నామని రెండు సార్లు వరుసగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డులు అందుకున్నామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో పద్మ అవార్డులను కూడా అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, రంగా కిరణ్, కూచిపూడి జగన్, మండే వీర హనుమంతరావు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా మహేష్ గౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు మహేష్ గౌడ్ రెండవసారి ఎన్నికయా ్యరు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఎన్నికల్లో భాగంగా కుక ్కడపు మహేష్ గౌడ్ 1476 ఓట్లతో ఎని ్నకైనట్లు ఆయన తెలిపారు. మొత్తం 13 మంది ఈ ఎన్నికల్లో పోటీ చేయగా మహేష్ గౌడ్ మంచి మెజార్టీతో గెలుపొందారు.

## వాయు కాలుష్యాన్ని నియంత్రిద్దాం



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:* డిసెంబర్ 2 నుండి 8 వరకు వాయు కాలుష్య నివారణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఆనందఖని పాత కొత్తగూడెం స్కూల్‌లో విద్యార్థులకు వాయు కాలుష్య నియంత్రణ గురించి అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్‌సీడీ అధికారి డాక్టర్ మధువరణ్ మాట్లాడుతూ.. గడువుతీరిన వాహనాలు వాడటం ద్వారా కాలుష్యం చెట్లను నరకడం వ్యవసాయ అనర్థాలను తగలబెట్టడం, విద్యుత్ అవసరాలకు బొగ్గు మండించడం, పరిశ్రమల నుండి వచ్చే వాయు కాలుష్యం మొదలగు కారణాలవలన గాలి లో స్వచ్ఛత తగ్గిపోయి ఆక్సిజన్ శాతం క్షీణించి మానవ మనుగడకు పెను ప్రమాదం ముంచుకొచ్చే అవకాశం ఉన్నదని తెలియచేసారు. ప్రతి ఒక్కరు కొత్త మొక్కలను నాటడం ద్వారా, చెట్లను పెంచడం ద్వారా, వాయ కాలుస్యని తగ్గించ వచ్చునని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రాకేష్, హెచ్ఈవో రాం ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత్, కమల, రమణ పాల్గొన్నారు

## మోరె భాస్కర్ మృతికి ఘన నివాళి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ అనారోగ్యంతో బుధవారం





మృతి చెందారు. ఈ విషయం తెలిసి వారి స్వగృహానికి మొరె భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహాన్నికి పూలమాలవేసి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావులు ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రంథాలయ మాజీ కమిటీ చైర్మన్ శ్రీ దిండిగల రాజేందర్‌చ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ అంబుల వేణు, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్,అహ్మద్, మసీద్, అరుణ్, గౌస్, సురేందర్, మరియు కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ఆరోగ్య కరదీపికను ఆవిష్కరించిన డీఎంహెచ్‌వో



*కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:* జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ చేతుల మీదుగా ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య ఆరోగ్య అధికారులకు కరదీపిక విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు దోహద పడుతుందని తెలిపారు. ఈ కరదీపికలోని అంశాలను ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాల మీద అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ కళ్యాణ్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దిన్ పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు జిల్లా అధికారికి వినతి



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ జిల్లా అధికారి నరేందర్‌ని రైతు సంఘాల నాయకులు కమ్మ నాయక్, కర్ణ నాయక్, శంకర్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, మంగ్య నాయక్, సాయి నాయక్‌ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ పరిధి, సుజాతనగర్ మండలంలో రెండు తాత్కాలిక పత్తి కొనుగోలు 4 ఎకరాల నుండి సుమారుగా 8 ఎకరాల వ్యవసాయ భూమి వరకు కేంద్రంగా ఏర్పాటు చేసుకున్న పత్తి కొనుగోలు కోసం సిండికేట్ దళారుల వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, తాత్కాలిక పత్తి కొనుగోలు కేంద్రాన్ని అనుమతి లేనప్పటికీ అమాయక రైతుల నుండి తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాల ఏజెన్సీ ప్రాంతాల గిరిజన రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేసి, తారం, వే బ్రిడ్జి కాటాలో తక్కువ బరువును చూపిస్తూ అధిక లాభాలను ఆర్జిస్తున్న దళారీ వ్యవస్థ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ రైతు నష్టపోవద్దని రైతులను కాపాడుకోవాలని, కొనుగోలు అమ్మకాలు మార్కెట్ యార్డ్ లోనే జరపాలని ప్రభుత్వం కోట్ల నిధులను ఖర్చు పెడుతూ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేస్తే వ్యవసాయ మార్కెట్ అధికారులు దళారుల ఇచ్చే కాసులకు ఆశపడి మార్కెట్ యార్డుకు రాకుండా వ్యవరిస్తున్నారు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*

రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి రహదారిపై, ఖాళీ ప్రదేశాల్లో ఆరబోసుకోగా అనేకచోట్ల వర్షాలు పడి ధాన్యం తడిచిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ బూటకపు హామీలే...

## ఏడాది పాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ సర్కార్

## రైతు రుణమాఫీపై ఎమ్మెల్యే భట్టి విక్రమార్క చర్చకు వస్తారా-బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు

*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ బూటకపు హామీలేనని, ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ఏడాది పాలన సంబరాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మధిర మండలం ఆత్కూరు రింగ్‌సెంటర్ నుంచి ఎర్రుపాలెం మండలం జమలాపురం వరకు బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతా ఆలీబాబా అరడజన్ దొంగలు సినిమాను తలపిస్తుందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పాలన తుపాకీ రాముడి మాటలతో మసిపూసి మారేడు కాయ చేస్తున్న చందంలా మారిందని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా





ఏడాదిపాలన పేరుతో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీపై స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చర్చకు వస్తారా అని ప్రశ్నించారు. రుణమాఫీ కానీ మధిర నియోజకవర్గం రైతులను క్యాంపు కార్యాలయానికి తీసుకురావాలా? లేఏక పార్టీ కార్యాలయానికి తీసుకురావాలో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. మాయమాటలతో కాలం గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, మధిర, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్, తాళ్లూరి సురేష్, జంపాల రవి పాల్గొన్నారు.

## ఎన్నెస్పీ కాల్వలను పరిశీలించిన ఎస్ఈ




*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో దెబ్బతిన్న చెరువులు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు(ఎన్నెస్పీ) కాల్వలను బుధవారం కల్లూరు ఎస్ఈ వాసంతి సందర్శించి పరిశీలించారు. మైలవరం బ్రాంచ్ కెనాల్‌లో దెబ్బతిన్న యూటీలను వెంటనే ఇసుక బస్తాలతో నీరు వృథా కాకుండా మరమ్మతులు చేస్తామని తెలిపారు. తద్వారా చివరి భూముల వరకు నీటి సరఫరా చేస్తామని పేర్కొన్నారు. శాశ్వత మరమ్మతులకు నిధులు మంజూరు కావల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్.రామకృష్ణ, డీఈ, జేఈలు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు

*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మపౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలను బుధవారం ఎర్రుపాలెంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేక్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు, శీలం ప్రతాపరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గంటా తిరుపతమ్మ, మల్లెల లక్ష్మణ్‌రావు, షేక్.ఇస్మాయిల్, తల్లపురెడ్డి నాగిరెడ్డి, నంద్రు శిరీష, షేక్.జానీపాషా పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ



*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

ఎర్రుపాలెం, జమలాపురం గ్రామాల్లోని వృద్ధాశ్రమాల్లో బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెంలోని కరుణ నిలయం వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకుడు యరమల పూర్ణచంద్రారెడ్డి వితరణ చేసిన బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. అలాగే జమలాపురం గ్రామంలోని బాలాజీభవన్ వృద్ధాశ్రమంలో యరమల పూర్ణచంద్రారెడ్డి రూ.20వేల వితరణగా ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రతాపరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గంటా తిరుపతమ్మ, మల్లెల లక్ష్మణ్‌రావు, షేక్.ఇస్మాయిల్, తల్లపురెడ్డి నాగిరెడ్డి, నంద్రు శిరీష, షేక్.జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీహోమం



*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశానుసారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో చండీహోమాన్ని వేదపండితులు. అర్చకులు వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సుఖసంతోషాలతో ఉండాలని ఈ హోమాన్ని నిర్వహించినట్లు ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది విజయకుమారి, భక్తులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్కే ఎన్నిక.....

## 732 ఓట్ల ఆదిక్యంతో గెలుపు...

*చింతకాని డిసెంబరు 4 ప్రభాతవార్త....*



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చింతకాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే ) 732 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఫలితాల్లో ఆర్కే భారీ మెజార్టీతో గెలుపొందాడు ఈ సందర్భంగా ఆర్కేను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ కన్నెబోయిన గోపి , మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బందేల నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి పలు అనుబంధ సంఘ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంలో ఆర్కే మాట్లాడుతూ తన మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.భట్టి విక్రమార్క ,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా వేణు ఎన్నిక...

*చింతకాని డిసెంబర్ 4 ప్రభాతవార్త...*



ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మధిర డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చిన్న మండవ గ్రామానికి చెందిన పర్స గాని వేణు గెలుపొందారు బుధవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఫలితాలలో వేణు భారీ మెజార్టీతో గెలుపొందరు ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకి కట్టుబడి పార్టీ బలోపేతం కోసం ప్రత్యేకంగా యువతలో పార్టీని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వేణును ఆ పార్టీ డివిజన్, మండల నాయకులు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు

## గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సమస్యలన్నీ పరిష 2రించాలని బిఆర్ఎస్ పార్టీ అనుబంధ యూత్ విభాగం మండల అధ్యక్షుడు వీరమళ్ల సుందరయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన చదువులు అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో సక్రమంగా మెను అందటం లేదని అన్నారు. సొంత భవనాలు లేని గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగాఉన్న గురుకుల పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయు విద్యార్థి సంఘం నాయకులు వెంకటేష్‌గౌడ్, అబ్బిమళ్ల నాగరాజు, తోట భిక్షం, శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు భాస్కర్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 4 ప్రభాత వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వాసి, తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భాస్కర్ మృతి తనను ఎంతో కలచివేసిందని పేర్కొంటూ, ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ ఉద్యమ కాలంలో రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రశంసించారు. పార్టీ గర్వించదగిన ఉద్యమకారుడిగా భాస్కర్ సేవలు చిరస్థాయిగా గుర్తింపబడతాయని నామ అన్నారు. భాస్కర్ లాంటి నాయకుడి మృతి కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటు అన్నారు, భాస్కర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కుటుంబ సర్వే డేటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలి :మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 4 ప్రభాత వార్త

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ బుధవారం



పరిశీలించారు. మొత్తం 97,000 ఆన్లైన్ డేటా ఎంట్రి చేయవలసినవి ఈరోజుకి 55ఖ000 పూర్తి అయినవి ఎక్కువ సిబ్బందిని కేటాయించి త్వరగా పూర్తిచేయాలని మేయర్ ఆదేశించారు.అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 26వ డివిజన్ రిక్కా బజార్, బ్రాహ్మణ బజార్, నందు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి షాదీ చెక్కులను.ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది. తదితరులు ఉన్నారు.

## రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన మార్కర్స్ అసోసియేషన్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 4 ప్రభాత వార్త

మంత్రిగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డిని ఈ సందర్భంగా గజమాల శాలువా తో సత్కరించారు అనంతరం కేకు కట్ చేసిశుభాకాంక్షలుతెలిపినారు. అనంతరం సంఘము సమస్యలు మంత్రి ని కలవడం జరిగింది. ఈ కార్యక్రంలో సంఘముసభ్యులు అదాలత్ నరేందర్, నునావత్ కిషన్ లీ జానీ. నవీన్. బూర్ల కృష్ణ రహీం గిరి. రామూర్తి. నరసింహరావు.భద్రం. దిలీప్. శ్రీనివాస్ వెంకటేశ్వర్లు. రమేష్, ఫయాజ్ , అన్వర్, సన్యాసిరావు, కాజా, రాజేష్ మరియు సీతారాం గార్లు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

### పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగిన ర్యాలీ

ఖమ్మం , డిసెంబర్ 4, ప్రభాత వార్త :

ఇటీవలే బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల ఘటనలు జరగడాన్ని నిరసిస్తూ బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావం తెలుపుతు వారి






రక్షణ కోసం , హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన , ర్యాలీ నీ పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు నిర్వహించారు . బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలని ఖమ్మం లోని హిందూ సంఘాలు విజ్ఞప్తి చేశారు. నిరసన ప్రదర్శన లో కాటేపల్లి లక్ష్మినారాయణ , బోనాల రామకృష్ణ , కీసర జయపాల్ రెడ్డి , తాంద్ర వినోద్ రావు , శీలం పాపారావు , నేరెళ్ళ శ్రీనివాస్ , సురేఖ , రాజ్యలక్ష్మి , పోతుల చంద్రశేఖర్ , సందీప్ , మోహన్ కృష్ణ మరియు ఇస్కాన్ ప్రతినిధులు , శ్రీ జీవదాసజీ వికాస తరంగిణి ప్రతినిధులు, ధార్మిక, ఆధ్యాత్మిక, భజన సంఘాలు ప్రతినిధులు, అన్ని హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ ప్రారంభం


### వేడుకకు హాజరైన తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే

ఖమ్మం, డిసెంబర్4, ప్రభాత వార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇ.ఎస్.ఐ. కవరేజి కార్మికుల సౌకర్యార్థం ఖమ్మం వెజిటబుల్ మార్కెట్ రోడ్ లోని రాపర్తినగర్ ప్రాంతంలో గల బిఎస్ఎన్ఎల్



భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ కార్యాలయాన్ని తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే బుధవారం ప్రారంభించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్మికులు వైద్య, అనారోగ్య, ప్రసూతి, వృత్తిపరమైన ప్రమాదాలు, శాశ్వత వైకల్యం, డిపెండెంట్ ప్రయోజనాలు పొందవచ్చని ప్రాంతీయ డైరెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డిజిఎం డి. శ్రీనివాసరావు, ఇ.ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్లు మహేష్ నాదల, మారేంరెడ్డి వినయ్, వేద ప్రకాష్, సూపరింటెండెంట్ డి. రఘునాథ, బ్రాంచ్ మేనేజర్ జి. సాయి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్)గా విజయం సాధించిన భూక్యా చిన్నయ్య నాయక్

రఘునాథపాలెం డిసెంబర్ 4 ప్రభాత వార్త




బుధవారం ఎలువడిన యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 537 ఓట్ల భారీ మెజార్టీతో భూక్యా చిన్నయ్య నాయక్ రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా (యూత్ కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రఘునాథపాలెం మండలంలోని యువతి యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు .వారు తమపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా వారి సమస్యల పట్ల ఎల్లవేళలా తోడుంటానని హామీ ఇచ్చారు.

## మణుగూరులో భూకంపం

### -భయంతో వణికిపోయిన ప్రజలు

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 04 :

మణుగూరులో బుధవారం భూకంపం వచ్చింది. దీంతో ప్రజలు భయంతో వణికిపోయారు. ఇంట్లో నుంచి ప్రజలు బయటకు పరుగులు



పెట్టారు. మణుగూరు మండలంలో ఉదయం 7.28 గంటల సమయంలో ఒక్క సారిగా భూ ప్రకంపనలు రావడంతో ప్రజల భయంతో వణికి పోయారు. మునుపెన్నడూ లేని విధంగా భూమి కంపించింది. ఇంళ్లతా కదిలిపోతున్నట్లు అనిపించడంతో పాటు ఇళ్లలో సామాన్లు పడిపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులుపెట్టినట్లు స్థానికులు తెలిపారు. భూగర్భంలో నుంచి పెద్ద ఎత్తున వచ్చిన రేడియేషన్‌తో 40కిమీ లోతునుంచి ఉద్భవించినట్లు, రిక్టార్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చినట్లు నమోదైనట్లు అధికారుల అంచనా. మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో భూప్రకంపనల తీవ్రత కనిపించింది. కొంత మంది సింగరేణి కార్మికులు భయంతో గనుల నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు.

## పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తరుణ్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 04 :

పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూరపనేని తరుణ్‌రెడ్డి గెలుపొందిననట్లు బుధవారం తెలిపారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గెలపొందిన తరుణ్‌రెడ్డికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా తరుణ్‌రెడ్డి కలవడంతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువతకు ఆదర్శంగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్యనాయుడు, కోర్నా ఆనంద్, బల్లెం సురేష్, షణ్ముక్, కరుణ్‌రెడ్డి,కుమార్, రాజేష్, మండల. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీం, గాండ్ల సురేష్, గుండగాని నాగేశ్వరరావు, తమ్మిశెట్టి సాంబతదితరులు పాల్గొన్నారు.



# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది
## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి
## బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు.. మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు.పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు





## పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాలి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్స్ జెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635 ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఆర్ టి మందులు క్రమం తప్పకుండా వాడాలి

### పౌష్టిక ఆహారం తీసుకోవాలి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి,

*ఖమ్మం డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

డిసెంబర్ 4వ తేదీన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏ ఆర్ టి సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం ఏ ఆర్ టి మందులు వాడుతూ వారి కుటుంబాన్ని జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి, డాక్టర్ పి వెంకటరమణ, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లెప్రోసి, డాక్టర్ కిరణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథులుగా హాజరై మందులు క్రమం తప్పకుండా వాడుతున్న వారికి బహుమతులు అందించడం జరిగింది. అనంతరం డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఏ ఆర్ టి మందులు వాడుతున్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులు వాడి తమ జీవన కాలాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ ఆర్ టి మందులు వాడే వారు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, డాక్టర్ మోహన్ రావు డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ జయ కుమార్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి సత్య కుమార్, మహమూద్ అలీ, టి వీరయ్య, ఎస్ రామకృష్ణ తిళిగి సెంటర్ సిబ్బంది, యన్. శంకర్, ప్రెసిడెంట్ ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్, సిబ్బంది జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ ఏ సుందర్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కొండల్ రావు, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ డిఆర్పి వి. శివయ్య తదితరులు పాల్గొన్నారు.







## పామ్ ఆయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టండి...

### గోద్రెజ్ కంపెనీ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం
### రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు

*ఖమ్మం ప్రభాతవార్త*

ప్రత్యేక ప్రతినిధి పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టాలని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోద్రెజ్ కంపెనీ అధికారులను ఆదేశించారు. బుధవారం



ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో కొనిజర్ల మండలం అంజనాపురం సమీపంలో నిర్మించనున్న ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కి సంబంధించి గోద్రెజ్ కంపెనీ , ఆయిల్ ఫెడ్ అధికారులతో సమీక్షించారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీని గోద్రెజ్ కంపెనీ వారు ఇక్కడ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పామాయిల్ తోటల పెంపకం పై రైతుల్లో చైతన్యం నింపుతున్నట్లు ,అందుకు అనుగుణంగా పామ్ ఆయిల్ తోటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ ప్రభుత్వానికి ఇచ్చిన హామీ ప్రకారం వేగంగా ఫ్యాక్టరీని పూర్తి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు పైగా ఫామ్ ఆయిల్ సాగులోకి రానుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా పామాయిల్ పర్సనల్ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు . అంజనాపురంలో పామాయిల్ పరిశ్రమ, సీడ్ గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు .పరిశ్రమ మ్యాప్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గోద్రెజ్ ,ఆయిల్ ఫెడ్ అధికారులు సౌగత్ అయోగ్ చావా వెంకటేశ్వరరావు ,పామాయిల్ రైతు నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు ,తాతా రఘునాథ్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు ,తదితరులు పాల్గొన్నారు

## 19వ డివిజన్లో పారిశుద్ధ్య ముమ్మరం

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 4 ప్రభాత వార్త*

ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఇంటింటి చెత్తను, చెట్ల కొమ్మలను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు,పాషా, బాల, శివరాం, రాము, డివిజన్ మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

### - మణుగూరు డీఎంకు సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుల వినతి

మణుగూరు, (ప్రభాతవార్త),డిసెంబర్ 04 :



ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి తగినంత మంది సిబ్బందిని నియమించి ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఆర్టీసీడిపో మేనేజర్ కె.శ్యాంసుదర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఎం.లక్ష్మణ్, రామకృష్ణ, నందు, రాజు, నాగేశ్వరరావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగనియామక పత్రాలు అందజేత

మణుగూరు, (ప్రభాతవార్త),డిసెంబర్ 04 :




సింగరేణి ఉద్యోగ నియామకపత్రాలు అందుకునేందుకు మణుగూరు ఏరియా నుంచి నవ ఉద్యోగులు పెద్దపెల్లికి బుధవారం తరలివెళ్లారు. యువవికాసం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రముఖ్యమంత్రి, సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం చేతులమీదుగా 13మంది ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. ప్రత్యేకబస్సుల్లో ఉద్యోగనియామకపత్రాలు అందుకునేందుకు నవ ఉద్యోగులను పంపినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేషన తెలిపారు.

## అసిస్టెంట్ చైర్మన్ పరీక్ష

మణుగూరు, (ప్రభాతవార్త),డిసెంబర్ 04 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న అంతర్గత సర్వేమజ్దూర్లకు అసిస్టెంట్ చైర్మన్ ప్రమోషన్ కొరకు బుధవారం పైలెట్‌కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 12పోస్టులకు గాను 10మంది అభ్యర్థులు హాజరైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సర్వే అధికారి శైలేంద్రకుమార్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సర్వేయర్ ఎండీ.హుస్సేన్‌భాష, హెడ్‌చైర్మన్ ఎం.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీ సర్వేను పరిశీలించిన డాక్టర్ నిశాంత్‌రావు

మణుగూరు, (ప్రభాతవార్త),డిసెంబర్ 04 :



మణుగూరు మండలంలో జరుగుతున్న లెప్రసీ సర్వేను బుధవారం మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిశాంత్‌రావు పరిశీలించారు. ఈ సర్వే 14రోజుల పాటు జరుగుతుందని, ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ నోడల్ ఆఫీసర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి

మణుగూరు, (ప్రభాతవార్త),డిసెంబర్ 04 :



సీపీఐ పార్టీ పుట్టి 100సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా నిర్వహించనున్న శతజయంతి ఉత్సవాలను ప్రతిగ్రామంలో ఘనంగా జరుపుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని గణేష్‌బజారు, చేపలమార్కెట్ ఏరియాల్లో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పేదవాడు ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందని, ప్రతిసమస్యపై పేదలపక్షాన పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని ఆయన అన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే పార్టీలు బలంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు దుర్గ్యాల సుధాకర్, మున్నా లక్ష్మీకుమారి, తోట రమేష్, జక్కుల రాజబాబు, రాములు, బాబు, ఆవుల వెంకటేశ్వర్లు, పిట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల నిర్ధారణకే నేషనల్ అచీవ్ మెంట్ సర్వే

పినపాక (ప్రభాతవార్త, డిసెంబర్ 4.



ఎంఈఓ. కొమరం నాగయ్య. పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు దేశవ్యాప్తంగా నేషనల్ అచీవ్ మెంట్ సర్వే జరిగినట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు.మండల పరిధిలో గల పాఠశాలలో విద్యార్థులకు న్యాస్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఎంపీయుపిఎస్ పోతిరెడ్డిపల్లి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న 9 మంది విద్యార్థులకు, మినీ గురుకులం పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న 29 మంది విద్యార్థులకు,రాధిక కాన్సెప్ట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు, భాషా ఎక్సలెంట్ హైస్కూల్లో మూడో తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు తొమ్మిదో తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు న్యాస్ పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.పరీక్షలను సీబీఎస్ఈ అబ్జర్వర్స్, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ పాఠశాలల సిబ్బంది,నాలుగు కాంప్లెక్స్ ల సీఆర్ పీ ల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో నేషనల్ అచీవ్ మెంట్ సర్వే నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య న్యాస్ పరీక్షలు జరుగుతున్న పాఠశాలలను సందర్శించి పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాస్ పరీక్ష ఆధారంగానే రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయనేది నిర్ధారిస్తారన్నారు.ప్రతి మూడేళ్ల కోసారి ఈ పరీక్షలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు.న్యాస్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్యంత దృష్టి పెట్టి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసినట్లు తెలిపారు.

## మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశం

### ఎన్జీఆర్ఐ సూచన మేరకు అప్రమత్తంగా ఉండాలి

### తాసిల్దార్ అద్దంకి నరేష్

పినపాక (ప్రభాతవార్త డిసెంబర్ 4.



మండల వ్యాప్తంగా పలుచోట్ల బుధవారం ఉదయం భూ ప్రకంపనాలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఎన్జీఆర్ఐ సూచన మేరకు ప్రజలు భూకంపం నుంచి స్వీయ రక్షణ కోసం అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ కార్యాలయం నుంచి మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల భూకంపం వచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పురాతన భవనాల్లో ఉన్న వారు వెంటనే ఖాళీ చేయాలని సూచించారు.గోడలు నేరైలు బారిన ఇళ్లలో నివసించడం క్షేమం కాదన్నారు.ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన సూచనలను తుచా తప్పకుండా పాటించాలని అయన కోరారు.బుధవారం సంభవించి నతాజా భూకంపంతో మండల ప్రజల్లో కొత్త భయం మొదలైంది. ప్రకృతి వైపరీత్యా విపత్తులను చూసిన మండల ప్రజలకు తాజా భూకంపం మరో ఆందోళనకరమైన కొత్త భయం మొదలైంది. భూకంపం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తాసిల్దార్ నరేష్ సూచించారు. భూకంపం సంభవించిన సమయంలో కంగారు పడి బయటకు వెళ్లడం వల్ల విద్యుత్ స్తంభాలు కూలి కరెంట్ షాక్ ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి భూకంపం వేళ ఇంట్లోనే వుండి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేయాలన్నారు. భూకంపం వేళ బయట వున్నవారు చుట్టు చెట్లు,భవనాలు లేని మైదానం ప్రాంతానికి చేరుకోవాలని, డ్రైవింగ్ లో వుంటే తమ వాహనాన్ని రోడ్డుపక్కన సురక్షిత ప్రాంతంలో ఆపుకోవాలని. కరెంట్ స్తంభాలు, హోర్డింగ్ లు, తాత్కాలిక నిర్మాణాలకు దూరంగా వుండాలన్నారు భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లను బలంగా నిర్మించుకోవాలన్నారు. ముఖ్యంగా బలమైన పిల్లర్లతో ఇళ్ల నిర్మించుకోవడం వల్ల భూకంపాల నుండి కాపాడుకోవచ్చన్నారు. పొలాల వద్ద వుండే రైతులు చెట్లకు దూరంగా వుండాలి. మైదాన ప్రాంతంలో వుండటమే సురక్షితమన్నారు. జాగ్రత్తలు పాటించడం వలన భూకంపాల నుండి ప్రతి ఒక్కరూ సురక్షితంగా తప్పించుకునే అవకాశం ఉందని తెలిపారు.

## ఈ నెల 7నుండి సీఎం కప్ పోటీలు

అశ్వాపురం, డిసెంబర్ 04, (ప్రభాతవార్త.



ఈ నెల 7 నుండి సీఎం కప్ ప్రారంభమవుతున్నట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ తెలిపారు. బుధవారం ఆయన తహ సీ ల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 7, 8 తేదీలలో సమీప ప్రభుత్వ పాఠశాలలో గ్రామస్థాయి పోటీలు,10,11,12 తేదీలలో మండల స్థాయి పోటీలు మండల కేంద్రంలో, 16 నుండి 21 వరకు జిల్లా స్థాయి పోటీలు కొత్తగూడెంలో 27 నుండి జనవరి 02 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాదులో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రన్నింగ్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖో ఖో క్రీడలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. మొత్తం 24 విభాగాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని, ఆసక్తిగల అభ్యర్థులు గ్రామపంచాయతీ సెక్రటరీల వద్ద పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడల నిర్వహణకు ఎంపీడీవో వరప్రసాద్, తహ సిల్దార్ బి స్వర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఎస్సై తిరుపతిరావు కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

## పోక్సో కేసులో నిందితుని రిమాండ్

అశ్వాపురం, డిసెంబర్ 04, (ప్రభాత వార్త.

పో క్సో కేసులో మండల పరిధిలోని రామచంద్ర పురం గ్రామానికి చెందిన యువకుని అరెస్టు చేసి బుధవారం మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు సిఐ అశోక్ రెడ్డి తెలిపారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినందున అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికల పట్ల అనుచితంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని, కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకొని ఆడపిల్లల పట్ల గౌరవంగా వ్యవహరించాలని తెలిపారు.

## పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహిద్దాం..



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని ఇంటి పరిశుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ అన్నారు. బుధవారం ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులో పారిశుద్ధ్య పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మనవార్డు పరిశుభ్రత మనదే అంటూ ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే రేసింగ్ ఆఫ్ తెలంగాణాగా నిలబెట్టిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను చేయాలని ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను చురగొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, జవాన్ కళ్యాణ్, ఐద్వా జిల్లా నాయకురాలు ఆలేటి సంధ్య, సిఐటీయూ అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కల్లేపల్లి మరియా, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ, ఆర్‌పి మమత పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్టు...

### - 8 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు



కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బైకుల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు సిఐ ఎం కరుణాకర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సిఐ వెల్లడిరచారు. ఈజీ మనికి అలవాటు పడిన భద్రాచలం పట్టణానికి చెందిన గుమ్మడి రాజు గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని విక్రయిస్తూ వచ్చిన డబ్బుతో



జల్సా జీవితాన్ని గడుపుతున్నాడు. మంగళవారం రాత్రి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా రాజు ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించింది. అతన్ని పోలీసులు ప్రశ్నించగా పొందలేని సమాధానం చెప్పడంతో అతని అదుపులోకి తీసుకొని విచారించారు. ఇటీవల కాలంలో ఖమ్మంలో 6, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించాడు. రాజును పోలీసులు అరెస్టు చేసి ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ స్పష్టం చేశారు. దొంగను అదుపులోకి తీసుకోవడంలో కృషిచేసిన సిఐ కరుణాకర్, కానిస్టేబుల్ శంకర్ సురేష్ నరేష్‌లను డీఎస్పి అబ్దుల్ రహమాన్ ప్రత్యేకంగా అభినందించారు.

## రోశయ్యకు నివాళులర్పించిన పసుమర్తి

కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త: కల్లూరు ఆర్యవైశ్య మండలంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సభ్యుల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సభ్యులు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెరుకుపల్లి నరేందర్



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెరుకుపల్లి నరేందర్ విజయం సాధించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికల్లో నరేందర్ విజయం సాధించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన చెరుకుపల్లి నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, యూత్‌నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలను తెలియజేశారు. నరేందర్ ఎన్నికపట్ల బయ్యారం రైతు సహకార సంఘం ఛైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విద్యా వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

## ఆర్యవైశ్యులకు మార్గదర్శకుడు కొణిజేటి రోశయ్య



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఆర్యవైశ్యుల మహాసభ మార్గదర్శకుడు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అని ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు ఆర్వపల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం కొణిజేటి రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య మహాసభ కళ్యాణ మండపంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో జన్మించిన ఆణిముత్యంగా ఆజీవాంతం ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా వివిధ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, గవర్నర్‌గా పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే అజెండాగా ముందుకు సాగారని అన్నారు. ఆర్థిక మంత్రిగా 16సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తిగా రోశయ్య అందరికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేశ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అనుబాబు, రామిడి శంకర్, బోనగిరి రమేశ్, నాగరాజు, మామిడాల భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## 7న ఆటోమోటార్‌ల బంద్



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: డిశంబర్ 7వ తేదీన ఆటోమోటార్ క్యాబ్‌ల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ ప్రచార గోడపత్రికలను ఏపీసీ నాయకులు ఆవిష్కరించారు. బుధవారం కొత్తబస్టాండ్ ఆటోల అడ్డావద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎడల ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఆటో, క్యాబ్ వాహనాల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి నేటికి పరిష్కరించకపోవడం దురదృష్టకరమన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్‌కై సంవత్సరానికి రూ.12వేలు మహాలక్ష్మీ పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు రూ.6వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సురెన్స్ ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. రూ.5లక్షల ప్రమాద భీమాను వెంటనే రెన్యూవల్ చేసి రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాయం వెంకన్న, షేక్ యాకూబ్‌షావలి, తాళ్లూరి కృష్ణ, మద్ది మల్లేశ్, పల్లి మల్లేశ్, ఎర్రయ్య, భూషణం, అశోక్, చందర్, షేక్ సలీం, వినయ్ కోరి, కుమార్, నహీం, బాబా, శివ కృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లిలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ప్రారంభం...



టేకులపల్లి ,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం ప్రారంభించారు. రేంజ్ ఆఫీస్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జి కృష్ణ గౌడ్, ఎఫ్డిఓ యు కోటేశ్వరరావు , ఎఫ్ఆర్ఓ ముక్తా హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీను, పి దేవ సింగ్, ఎం హసిరాం, బీట్ అధికారులు ఎస్ నగేష్, డి రామ్మూర్తి, బి రామ్ సింగ్, బి పవన్ కుమార్, ఏ గాంధీ, బి లక్ష్మి, జి లక్ష్మణ్, బి రవి, ఎల్ గౌరమ్మ, బి శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ బలరాం, బేస్ క్యాంప్ నరేష్ నాయకులు కోరం సురేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, మూడ్ సంజయ్, బర్లగూడెం మాజీ సర్పంచ్ మోహన్, నెహ్రూ, నాకా, సతీష్, సుదీప్, వెంకన్న, ఇస్లావత్ రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు.

..టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రథమ సంవత్సర విద్యార్థులు ,ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించినట్లు బుధవారం అధ్యాపకులు తెలిపారు.




ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడారు.ఇంటర్మీడియట్ స్థాయి వయసు ఎంతో సున్నితమైనదని, ఒడిదుడుకులమయమని, విద్యార్థులు ఈ వయసులో, సమాజంలోని చెడు వ్యసనాలకు బానిస కాకుండా, క్రమశిక్షణతో తమ జీవితంలో ఏర్పరచుకున్న, లక్ష్య సాధన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించుటకు, అహర్నిశలు కృషి చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధించి ,జిల్లా ,రాష్ట్రస్థాయిలో తమ కళాశాల ప్రతిభను చాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు, కల్పన, శంకర్ , డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్ వై చిన్నప్పయ్య, విశిష్ట అతిథి ఖుర్షిద్అహ్మద్ , అధ్యాపకులు బసవమ్మ ,సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు ,వేణుగోపాల్ ,శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి ,ప్రమోద్ ,కుమార్ ,నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది రవి,రమేష్ ,బుల్లారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ కార్యవర్గం



టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మూడ్ గణేష్ చౌహాన్, ఉపాధ్యక్షుడిగా చిలువేరు చంద్రశేఖర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఆన్లైన్ ఓటింగ్ పద్దతి ద్వారా పోటీల్లో ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నిక పట్ల పలువురు మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా-పలువురికి గాయాలు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడిన సంఘటన బుధవారం ఉదయం



మండలంలో చోటు చేసుకుంది. మండలంలో వినాయకపురం నుండి అశ్వారావుపేట వైపు వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలతో వస్తున్న ఆటో మండలంలోని తిమ్మాపురం ప్రాంతంలో కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి బొల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న కూలీలు పలువురికి గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటీన అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ప్రమాదబాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):



స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం ప్రాంతంలో ఆసుపాక నుండి అశ్వారావుపేట వైపు కూలీలతో వస్తున్న ఆటోకి కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలకు గాయాలు కాగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న జారె వైద్యశాలకు వెళ్ళి వారిని పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులకు ఎమ్మెల్యే జారె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతుల ఆందోళన

దమ్మపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): లింగాలపల్లి గ్రామంలో వరి రైతులు బుధవారం ఆందోళన చేశారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని జిసిసి వారు కొనుగోలు చేయడం లేదని సివిల్ సప్లై అధికారి సమక్షంలోనే తాము ధాన్యం కొనుగోలు చేస్తామని జిసిసి చెబుతుండటపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం రాశులుగా పోసి ఉందని దాదాపు 10రోజులుగా ధాన్యం ఇక్కడ ఆరబోసి కాపలాగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వాతావరణం ఆందోళన కరంగా ఉందని దీంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని అన్నారు. అధికారుల సమన్వయ లోపంతో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు

## ఎమ్మెల్యే జారెకు హెచ్ఎంల వినతి

### హైస్కూల్ ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వినతి



అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల, మైనార్టీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, హెచ్ఎంలు బుధవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను పలు సమస్యలపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి ఎత్తుగా ఉండటం వలన వర్షం పడినప్పుడు వర్షపు నీరు మొత్తం హైస్కూల్ ఆవరణలోకి వస్తుందని అదే విధంగా ఇక్కడ మైనార్టీ వసతిగృహం కూడా ప్రాంగణంలో ఉండటం హాస్టల్ వినియోగించే నీరు మొత్తం లేడీస్ హాస్టల్ గ్రౌండ్‌లోకి వస్తుందని అలా వచ్చిన నీరు బయటకు వెళ్ళే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. కావున ఈ వ్యర్థనీరు బయటకు వెళ్ళేందుకు గాను డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని హెచ్ఎంలు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, హైస్కూల్ బాలుర ప్రధానోపాధ్యాయురాలు పి హరిత పాల్గొన్నారు.

## పేటలో కొణిజేటి రోశయ్య వర్ధంతి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతిని మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం నిర్వహించారు. స్థానిక భద్రాచలం రోడ్‌లోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద రోశయ్య చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అపార అనుభవం కలిగి 16 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా పనిచేయడంతో పాటు పలు హోదాల్లో ఆయన సేవలు అందించారని ఇదే క్రమంలో ముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఇదే క్రమంలో తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన తన సేవలను అందించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరావు చిన్నారులకు లంచ్ బాక్స్‌లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరావు, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, శీమకుర్తి సుబ్బారావు, బాలగంగాధర్, యశోద వెంకటరావు, కలకోటి సత్యనారాయణ, కంచర్ల పవన్, వేముల రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తుమ్మల యుగంధర్ ఆరా

దమ్మపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. బుధవారం తుమ్మల క్యాంప్ కార్యాలయంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంకు కృషిచేశారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం





దమ్మపేట, ఏజెన్సీ ,డిసెంబర్ 4 (ప్రభాతవార్త : మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం చెరువు వద్ద ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గురు స్వామి నరసింహ చారి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సొసైటీ చైర్మన్, రైతుబంధు సమితి మాజీ జిల్లా కన్వీనర్ రావు జోగేశ్వరరావు అయ్యప్ప మాల ధరించి 41 రోజులు అయ్యప్ప దీక్షను చేపట్టారు. 41 రోజుల అయ్యప్ప దీక్ష అనంతరం బుధవారం ఇరుముడి కార్యక్రమాన్ని నరసింహ చారి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కడకు విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం స్వాములతో కలిసి అయ్యప్ప స్వామి కొండకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పమాల ధారుల ఇరుముడి మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ ఇరుముడి మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు పలు సమస్యలను ఎమ్మెల్యే జారెకు తెలుపగా ఆయన సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి ట్రై సికిల్‌కు రిపేర్ చేపించిన ముళ్ళపూడి

దమ్మపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):



మండలంలో ఓ దివ్యాంగుడు తనకు గల ట్రై సైకిల్‌ను మరమ్మత్తులు చేపించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న క్రమంలో సేవా రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయకుడు, మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరావు అట్టి వాహనానికి మరమ్మత్తులు చేపించారు. మండలంలోని చిన్నగొల్లగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడి ట్రైసైకిల్ మరమ్మత్తులకు గురై ఇబ్బందులు పడుతుండగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ముళ్ళపూడి ఆ వాహనాన్ని రిపేర్ చేపించి అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళ విశ్వనాధ్, టి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నరికేశారు.. ఎత్తుకెళ్లిపోయారు..

### - రామచంద్ర కాలేజీలో మాయమైపోతున్న టేకు చెట్లు

### - చోద్యం చూస్తున్న అటవీ అధికారులు




లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త: మండలం లోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడల అభివృద్ధికి కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి పనులలో భాగంగా కాలేజీలో ఉన్న కొన్ని చెట్లను మిషన్ తో కట్ చేయించారు. ఇదే అదునుగా భావించిన కొందరు ఫారెస్ట్ వారి అనుమతి లేకుండా టేకు చెట్లను కూడా నరికి ముక్కలుగా కట్ చేసి గుర్తు తెలియని వాహనంలో





రాత్రి సమయంలో తరలించినట్టు స్థానికులు తెలిపారు. నరికిన చెట్ల వేర్లు(మోట్లు)కనపడకుండా చెత్తాచెదారం పోసి మోట్లపై నిప్పంటించారు ఇదంతా చూసిన స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. నరికి ఉన్న కలపను తీసుకువెళ్లే దొంగలు అయితే మోట్లకు నిప్పు పెట్టకుండా తీసుకువెళ్లేవారు. మొట్లకు నిప్పు పెట్టి తీసుకువెళ్లడంతో ఇదంతా ఇందులో సంబంధం ఉన్నవారే కావాలనే టేకు చెట్లను నరికి మాయం చేశారని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులు మరియు కాలేజీ యాజమాన్యం స్పందించి కాలేజీలో టేకు కలప నరికి మాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుకుంటున్నారు.





- చోద్యం చూస్తున్న అటవీ అధికారులు

జిల్లా అటవీ శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రామచంద్ర కాలేజీలో యదేచ్చగా టేకు చెట్ల దుంగలను నరికి ఎత్తుకెళ్తున్నా కానీ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ఎంతో విలువైన కలపను నరికి తీసుకెళ్తున్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని, అధికారులు ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇ

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త: పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయం వ్యవస్థాపకులు వంగమద్ది రాములు అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాపాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయం వ్యవస్థాపకులు వంగమద్ది రాములు మంగళవారం రాత్రి మరణించారు. బుధవారం పాత పాల్వంచ గడియకట్టలోని రాములు స్వగృహంలో ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీసీబీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం పాత పాల్వంచలోని స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో కొత్వాల పాల్గొన్నారు. సూరిబాబు దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాపాత పాల్వంచ నివాసి, చర్చి ఫాస్టర్ పొదిల సూరిబాబు ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా కొత్వాల పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. సంతాపసభలో కొత్వాల మాట్లాడి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య వర్ధంతికి హైదరాబాద్ వెళ్లిన కాల్వ సుజాత అభిమానులు



వైరా, డిసెంబర్04,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్లోని హైటెక్స్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి వైరా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అభిమాన సంఘం సభ్యులు వైరా నుండి బస్సులో హైదరాబాద్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు వైరా కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆర్థికశాఖ మాత్యులుగా అనేక సేవలందించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిన మహానుభావుడు కొణిజేటి రోశయ్యని ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనుడు రోశయ్యని అన్నారు. ఆర్యవైశ్యుల కోసం కృషి చేసిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సుజాత, అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మండల మహాసభ ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి



వైరా, డిసెంబర్04,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన వైరా వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో కొణిజేటి రోశయ్యకి రెండు నిముషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. రోశయ్య చేసిన పదవుల గురించి ఆయన అసెంబ్లీలో ఎక్కువసార్లు బడ్జెట్‌ప్రవేశపెట్టిన అనుభవం పాల్గొన్నారు. మన ఆర్యవైశ్యుల్లో ఇలాంటి నాయకుడని కోల్పోవడం బాధాకరం అని ప్రసంగంలో వక్తలు తెలిపారు. అనంతరం ధాతల సహకారంతో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు కుట్టుమిషన్లు, నిత్యవసర సరుకులు వైరా బస్టాండ్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్‌పెరుమాళ్ళ కృష్ణమూర్తి,వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు దారా వెంకటకృష్ణ, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నూకల వాసు, వనమా చిన్ని, కొణతాలపల్లి సుబ్బారావు, నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రధర్, మిట్టపల్లి వినోద్‌కుమార్, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి విజయకుమార్, మిట్టపల్లి నాగేశ్వరరావు, కొప్పురావూరి గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి నాగేశ్వరరావు, కొణతాలపల్లి నగేష్, తెల్లకుల సందీప్, యండ్రపుడి శివశంకర్, ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, మిట్టపల్లి పద్మజ, నూకల అన్నపూర్ణ, రంగా వాసవి, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల రోజా, రాయల అన్నపూర్ణ తదితరులుపాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం..



కారేపల్లి డిసెంబర్4: ప్రభాతవార్త బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి సింగరేణి మండల అధ్యక్షుడు పోలూరి రామారావు అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు బాజు మల్లయ్య గూడెం కారేపల్లి క్రాస్ రోడ్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఉన్నత స్థితికి తెచ్చేందుకే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు ప్రజలకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించి అన్ని వర్గాలకు నేనున్నాను అని భరోసా కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. టిడిపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో మంచి స్పందన లభిస్తోందన్నారు. జోరుగా సభ్యత నమోదు కార్యక్రమం సాగుతోందని ఉత్సాహంగా పార్టీలో చేరేందుకు కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దూళిపాళ్ల భాస్కరరావు, కర్నాటి సీతారాములు, వేములూరి కోటాచారి, ఆవుల అంజయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సాల్కి, ద్వాలి, చిర్ర భద్రయ్య, పాటి వెంకటేశ్వర్లు, ముత్తినేని వెంకన్న, కటికపెల్లి నాగేశ్వరరావు, బోడ మంగీలాల్, ఉన్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## పలు పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాలు పరిశీలన



కారేపల్లి డిసెంబర్4 ప్రభాతవార్త సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు పాటిమీద గుంపు ,బాజు మ లాయి గూడెం సూర్య తండా బోటి తండా జైత్రం తండా ఎ ( ం ౦ బ ౦ డ ౨ గ్రామపంచాయతీలలో స్థానిక సంస్థలకు సంబంధించి నిర్వహించే పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజనాల నిర్వహణ తీరును ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం కూరలు వండి పెట్టాలని ప్రతిదీ పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కూరగాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని బ్రాండెడ్ నూనెలు వినియోగించాలని కోరారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీలలో , పోలింగ్ బూతులు, సౌకర్యాలు, ఎలా ఉన్నాయో పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన సదుపాయాలపై ఆరా తీశారు. దివ్యాంగులకు సీనియర్ సిటిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన ఏర్పాట్లను చూశారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన సదుపాయాలపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజు మ లాయి గూడెం పంచాయితీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎం కార్యాలయాన్ని వర్చువల్ గా ప్రారంభించిన సీఎం

## ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ,డి ఎఫ్ ఓ,

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాత్ వార్త

సత్తుపల్లి పట్నంలో రెండున్నర కోట్ల రూపాయల అంచనా వేంతో నూతనంగా నిర్మించిన అటవే అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ కార్యాలయం ను క్యాంప్ ఆఫీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి డిజిటల్ వర్చువల్ గా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమక్షంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించడం జరిగింది అనంతరం కార్యాలయం ఆవరణలో నూతనంగా డి ఎం నివాస గృహం ఇద్దరూ ప్లాంటేషన్ మేనేజర్ల కార్యాలయ లను, నివాస గృహాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి



దయానందు ప్రారంభించారు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వారు ఈ అధికారులు కార్యాలయ నివాస గృహాలు చాలా అద్భుతంగా నిర్మించారని అన్ని భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి పరిశీలించి డిఎం గణేష్ ను అభినందించారు అనంతరం నూతన కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఖమ్మం డిఎఫ్ఓ విక్రమ్ సింగ్ సిద్ధార్థలు మొక్కలు నాటారు ఈ కార్యాలయ భవనాలు నిర్మాణాలను ఖమ్మం డీఎఫ్ఓ విక్రమ్ సింగ్ సిద్ధార్థ సైతం నూతనంగా నిర్మించిన ఈ భవనాలను అన్ని గదులను స్వయంగా పరిశీలించి చాలా సుందరంగా నిర్మించారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఖమ్మం డి ఎఫ్ ఓ విక్రమ్ సింగ్ సిద్ధార్థ డివిజనల్ మేనేజర్ గణేష్ ఎఫ్ డి ఓ మంజుల కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి ఫారెస్ట్ రేంజర్ స్నేహలత ప్లాంటేషన్ మేనేజర్లు బ్రహ్మాచారి నాగరాజు చంద్రకళ డిపిఎం సిద్ధార్థ అటవీ అభివృద్ధి సంస్థసిబ్బంది తదితరులు హాజరైన వారిలో ఉన్నారు

# విరాట్ నగర్ జోహార్ నగర్ లో ఉన్న చెట్లను తొలగించండి

## డి ఎఫ్ ఓ తో చర్చించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో విరాట్ నగర్ జవహర్ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ఇల్లు లామధ్య చెట్లు పెరిగి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని ఈ చెట్లను వెంటనే నరికించాలని ఖమ్మం జిల్లా ఫారెస్ట్ అధికారి (డిఎఫ్ఓ) విక్రమ్ సింగ్ సిద్ధార్థ కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ వివరించారు. సత్తుపల్లిలోని అటవీ అభివృద్ధి డివిజనల్ అధికారి నూతన భవనాలు ప్రారంభోత్సవానికి బుధవారం వచ్చిన డిఎఫ్ఓ విక్రమ్ సింగ్ సిద్ధార్థతో డి ఎం కార్యాలయంలో ఎమ్మెల్యే కలిసి వివరించటం జరిగింది. పై రెండు ప్రాంతాల్లో



ఎంతో కాలం నుంచి ప్రజలు నివాసిస్తున్నారని ఈ ప్రాంతాల్లో జామాలు చెట్లు విపరీతంగా పెరిగి ఏ సమయంలో విరిగి ఇంటి మీదపడతాయో అర్థం కాక భయం గుప్పెట్లో పెట్టుకొని జీవిస్తున్నారని ఎమ్మెల్యే డీఎఫ్ఓ దృష్టికి తీసుకొచ్చారు పై రెండు ప్రాంతాలకు చెందిన ప్రజలు చాలా కాలం నుంచి ఈ చెట్లు వల్ల ఇబ్బంది పడుతున్నారని గాలి వర్షాలు సమయంలో సైతం ప్రజలు భయం తో జీవిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి డిఎఫ్ ఓ కి వివరించడం జరిగింది విరాట్ నగరం జవహర్ నగర్ ప్రాంతాల్లో ఉన్న చెట్లకు కటింగు అనుమతులు వచ్చాయని త్వరలో చెట్లను నరికిస్తామని డిఎఫ్ఓ విక్రమ్ సింగ సిద్ధార్థ ఎమ్మెల్యేకు వివరించారు. పట్టణంలోని అర్బన్ పార్కులో ముస్లింలు చెందిన కబరస్థాన్ విషయం గురించి డిఎఫ్ఓకి ఎమ్మెల్యే వివరించడం జరిగింది. ముస్లింల కబురుస్తాను పూర్తిగా ఫారెస్ట్ లో ఉందని అది ప్రభుత్వ భూమి కాదని డీఎఫ్ఓ ఎమ్మెల్యేకి వివరించడంజరిగింది ఆమెతోపాటు సత్తుపల్లి అటవీ అభివృద్ధి డివిజనల్ అధికారి జి గణేష్ ఎఫ్ డి ఓ మంజుల ఫారెస్ట్ రేంజ్ అధికారి స్నేహలత వారిసిబ్బంది ఉన్నారు.

# తల్లాడ మండల విద్యాశాఖకు ఏమైంది...?

### ఉపాధ్యాయ సంఘాల్లో తగిన పోరాట పటిమ- చోద్యం చూస్తున్న ఉపాధ్యాయులు

తల్లాడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త

తల్లాడ మండల విద్యాశాఖ అంటే స్పెషల్ విఐపి స్థాయికి చేరింది. కొన్ని సందర్భాల్లో మండల స్థాయిలో విద్యా వ్యవస్థ భ్రష్టు పడుతున్నా ఉపాధ్యాయ సంఘ నేతలు పట్టించుకునే స్థాయిలో లేరు. ఒకప్పుడు జిల్లా, లేదా మండల విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం చూపాలంటే వామ్మో ఉపాధ్యాయ సంఘ నేతలతో ఇబ్బందవుతుందనే భయం ఉండేది. రాను రాను ఉపాధ్యాయ సంఘాల్లో పోరాట పటిమ తగ్గడమే గాక, విద్యా వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు కొందరు గతంలో హాస్టల్‌లోనే చదువుకొని రిజర్వేషన్ల ద్వారా మండల స్థాయి అధికారులుగా చెలామణి అవుతున్న గతంలో ఏ స్థాయి నుండి వచ్చామనే విషయాన్ని మర్చిపోతు న్నారంటే వారిమానసిక పరిస్థితికిఅద్దం పడుతోం ది. జిల్లా కలెక్టర్ నుండి ముఖ్యమంత్రి వరకు ప్రభుత్వ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నా భోజనం పథకం పరిరక్షించడంతో పిల్లలతో కలిసి భోజనం చేయమని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా మండలంలోని కొంత మంది అధికారులు కలెక్టర్, అదనపు కలెక్టర్, డిపిఓ, జిల్లా విద్యాశాఖధికారి తనిఖీకు వచ్చినప్పుడే పిల్ల లతో కలిసి భోజనం చేసే కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే ఈ అధికారులను మండల అధికారులు అనాలా..? స్పెషల్ విఐపి అనా లో.. విద్యావంతులైన ఉపాధ్యాయులు, విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న మేధావులు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టళ్ళు, పాఠశాలలను పరిశీలించడం కోసం జిల్లా అధికారులు వస్తున్నారంటే పిల్లలకు పౌష్టికాహారం, గుడ్లు కూడా ఏజెన్సీలు ఏర్పాటు చేస్తుండటంతో అధికారులు ఏంచక్కా పుష్కలంగా భోజనం చేసి, సిబ్బందికి భోజనం బాగుందని సర్టిఫికేట్ ఇచ్చి వెళ్ళే పరిస్థితి ఉందంటే మండలంలో విద్యాశాఖ పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను గుర్తించడం కోసం ఏర్పాటు చేసిన నాస్ పరీక్షలను తనిఖీ చేయడం కోసం తల్లాడ, పినపాక, బిల్లుపాడు పాఠశాలలకు వచ్చి బిల్లుపాడులో పిల్లలతో కలిసి భోజనం చేస్తుండగా మండల విద్యాశాఖ అధికారికి మినరల్ వాటర్ బాటిల్ ఏర్పాటు చేయగా పిల్లలకు గ్లాసులు కూడా ఏర్పాటు చేయలేదు. సాధారణంగా ఉన్నతాధికారులు తనిఖీకు వచ్చినప్పుడు పిల్లలకు ఏమైతే ఏర్పాట్లు చేస్తారో అవే అధికారులకు కూడా కొనసాగించాల్సి ఉంటుంది. దీనికి భిన్నగా ఎంఈఓకు వాటర్ బాటిల్ పెట్టి పిల్లల మనోభావాలను దెబ్బ తీసే విధంగా నిర్వహించడపై పలు విమర్శలు వస్తున్నాయి. రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే విధంగా కృషిచేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



### వారానికి మూడు గుడ్లు ఎక్కడ...?

మధ్యాహ్నా భోజన పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడం కోసం ఓ బృందాన్ని జిల్లాలోని పాఠశాలలను పరిశీలించడం కోసం రాగా ఎక్కడ వారానికి మూడు గుడ్లు పంపిణీ చేయడం లేదని, కమిటి వెల్లడించడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్‌తో రివ్యూ నిర్వహించారు. వెంటనే విద్యాశాఖ అధికారి ఎంఈఓలతో సమావేశం ఏర్పాటు చేయగా కమిటీ సభ్యులు మూడు గుడ్లు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించగా మార్కెట్‌లో గుడ్డు రేటు ఎక్కువగా ఉందని, ప్రభుత్వం ఐదు రూపాయలే ఇస్తుందని చెప్పగా కమిటీ తీవ్రంగా మండిపడి వారానికి ఎవరైతే ఆయా మండలాల్లో మూడు గుడ్లు పంపిణీ చేయడం లేదో వారికి రావాల్సిన గుడ్లను హెచ్‌ఎంలు బాధ్యత వహించి, అవసరమైతే వారి వేతనంలో 25 శాతం పెనాల్టితో అదనంగా రికవరీ చేయమని కోరినా ఉపాధ్యాయుల్లో మార్పు రావడం లేదంటే మండలంలో అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థమవుతోంది.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సత్తుపల్లి లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షపరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన ఎంఈఓ



సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాత్ వార్త

రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పరిరక్షించేందుకు కేంద్ర విద్యా శాఖ బుధవారం నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను సత్తుపల్లి మండలంలో నిర్వహించింది. ఈ వితిళీ పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాలను టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయం, త్రివేణి స్కూల్, వి వి విద్యాలయం, జ్యోతి నిలయం, గిలీళిళీ సత్తుపల్లి బాయ్స్ స్కూల్ ను సత్తుపల్లి ఎంఈఓ ఎన్ రాజేశ్వర్ రావు తనిఖీ చేయడం జరిగింది. లాంగ్వేజ్ లు,సాంఘిక,గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మరియు అబ్జర్వర్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు తగిన సలహాలు సూచనలను ఎంఈఓ రాజేశ్వరావు ఇవ్వడం జరిగింది

## దేవాలయం నిర్మాణానికి 21 232 రూపాయలు విరాళం

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నిర్మిస్తున్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి జంగారెడ్డి గూడెం కి చెంది నచావల సుబ్బయ్య శ్రీమతి లక్ష్మి కుమారుడు శివ నాగరాజు శ్రీమతి సునీత, చి:విహాస్, అల్లుడు మానికల ప్రసాద్ శ్రీమతి శివ పార్వతి, చి:శర్వాణి, చి:లోహిత, చి:హృద్యాన్ అందరూ కలిసి దేవాలయ నిర్మాణానికి 21,232 రూ.లు విరాళం బుధవారం ఆలయ కమిటీకి అందజేశారు. వారిని వారి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ... ట్రస్టు సభ్యులు దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, సోమిశెట్టి శ్రీధర్ చైర్మన్, ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, రాగాల చంద్రారెడ్డి శాశ్వత చైర్మన్, రాగాల రమేష్ రెడ్డి కోశాధికారి దాతలను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది

## సింగరేణి కార్మి కుని మృతి కి ఏఐటియుసి సంతాపం

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త

సింగరేణి లో ప్రమాదవశాత్తు బుధవారం తిట్ల సత్యనారాయణ (హెడ్ ఓవర్ మెన్) మృతి పట్ల గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తీవ్ర సంతాపం తెలిపింది కిష్టారం ఓసి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప పిట్ కార్యదర్శి భరణి ఐ ఎన్ టి యు సి పెట్టుకార్యదర్శి బాలాజీ యాక్టింగ్ మేనేజర్ వల్ల మాల బాబు ఆధ్వర్యంలో బుధవారం 7 ఎల్పి లోమృతి చెందిన తిట్ల సత్యనారాయణకు సంతాపం వ్యక్తం చేశారు కార్మికులందరూ కూడా గన్నులో రక్షణతో కూడిన పనులు చేపట్టి ఆరోగ్యం అందంగా ఉండాలని వారు సూచించారు

# ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసిన రాయల

*ముదిగొండ ప్రభాతవార్త 4:*

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు బుధవారం రోజున ముదిగొండ మండలంలో పర్యటించారు అందులోని భాగంగా ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి కళాశాలలో విద్యార్థులకు ఏమైనా అసౌకర్యాలు ఇబ్బందులు ఉన్నాయా అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ భోజనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. గత పది సంవత్సరాల్లో తీళీళీ ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో పేద విద్యార్థుల కోసం మెస్ చార్జీలను, కాస్మొటిక్ చార్జీలను పెంచిందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు గారు మరియు పసుపు లేటి దేవేంద్రం, మందడపు నాగేశ్వరావు మరియు మండల, గ్రామ నాయకులు. ఉన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశువైద్య శిభిరంను బుధవారం నిర్వహించారు. శిబిరంలో చూడు కట్టని ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు ముచ్చర్ల పశువైద్యులు డాక్టర్ గోపికృష్ణ, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మందులు రైతులకు పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్య విషయంలో రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ పశువైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ నర్సింహారావు, గోపాలమిత్ర మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలవ గండితో పంట పొలాల్లోకి నీళ్లు నష్టపోయిన అన్నదాతలు

*చంద్రుగొండ ప్రభాతవార్త*

సీతారామ కాలవకు సంబంధిత అధికారులు గండి పెట్టడంతో నీళ్ల పంట పొలాల్లోకి చేరాయి దీంతో బాధిత రైతులు లబోదిబో మంటున్నారు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని మద్దుకూరు గ్రామం శివారులో సీతారామ కాలువ లో వర్షాలకు చేరిన నీటిని తొలగించే అందుకు సంబంధిత అధికారులు గండి పెట్టించారు కాలువ లోనే మీరు సమీపంలోని పంట పొలాల్లోకి చేరాయి ప్రధానంగా కోత దశలో ఉన్న సుమారు 50 ఎక రాలకి పైగా వరి పొలాల్లోకి నీళ్ల చేరాయి అదేవిధంగా కోత కోసిన వరి మల్లో నీళ్ల చేరాయి దీంతో వరిగడ్డి తడిసి ముద్దయింది సుమారు 25 ఎకరాల గడ్డి తడవడం తో తమ పశువులకు ఈ సంవత్సరం గ్రాసం లేకుండా పోయిందని రైతులు మాచినేని కృష్ణారావు కృష్ణ గుంటూరు చిట్టిబాబు దుర్గారావు నల్లమోతు మురళి మల్లయ్య రాజయ్య రాములు ఆవేదన వ్యక్తం చేశారు తనకు నష్టపరిహారం అందించాలని వారి డిమాండ్ చేస్తున్నారు

## మాలలు మానువాదులు ఎలా అవుతారు

*చంద్రుగొండ ప్రభాతవార్త*

మాలలు మాను వాదులు ఎలా అవుతారని మాల మహానాడు అశ్వరావుపేట నియోజకవర్గం ఉపాధ్యక్షుడు దాసరి రామారావు ప్రశ్నించారు ఆయన సంఘం మండల శాఖ సమావేశం బుధవారం జరిగింది ఈ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతున్న తీరు సరికాదన్నారు గ్రామాలలో మాల మాదిగలు అన్నదమ్ముల ఉంటున్నారని విడదీసే వ్యాఖ్యలు సమర్థనీయం కాదన్నారు ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు బడుగు శంకర్ నాయకులు తలారి నాగరాజు వేలంగి బాలకృష్ణ తంబళ్ల మంగయ్య భేతి నాగబాబు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి..

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను పటిష్టంగా అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. ఎ . ఈ నెల 11న సింగరాయపాలెంలో జరిగే పార్టీ డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో పార్టీ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంబటి శ్రీనివాస్‌రెడ్డి, ఇంజం నాగభూషణం, బాదావత్ శ్రీనివాస్, కిన్నెర రామచంద్రయ్య, రాయల సత్యనారాయణ, వినుకొండ నాగేశ్వరరావు, కిన్నెర రామచంద్రయ్య, దేగల రాంబాబు, ఉప్పరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువుల దాడిని ఖండిస్తూ కల్లూరులో నిరసన

*కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

కల్లూరు మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మహిళలతో భారీ ర్యాలి నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో స్వాముల అరెస్ట్‌లకు గాను నిరసన తెలిపారు. ఇక నుండి అయినా హిందువులు మేల్కొని హిందు ధర్మాలను, మతాలను కాపాడాలని, హిందువులంతా ఏకం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు, పసుపులేటి సుబ్బారావు, బుర్రి వెంకట రామారావు, బొడ్డు కృష్ణ, కురివెళ్ళ కృష్ణమాచారి, జగదీష్, బందెల రాజా, మహిళలు పాల్గొన్నారు.

## దళారులకు రైతులు వరిధాన్యం అమ్ముకోవద్దు....

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



రైతాంగం ఆరుకాలం కష్టపడి పండించిన వరిధాన్యం పంటను దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి కోరారు. కామేపల్లిలో ప్రాథమిక సహకార పరపతి సంఘం, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారంఆకస్మీకంగా పరిశీలించారు. రైతులకు ఏలాంటి అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులు ఈ కేంద్రంకు తీసుకొచ్చిన వరి ధాన్యానికి ఎప్పటికప్పుడు కాటాలు వేయాలని సూచించారు. అందుబాటులో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ మద్ధతు ధర, బోనస్‌ను పొందాలని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల అభివృద్ధి సంక్షేమంకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఏవో బి. తారాదేవి, మాలోత్ బావ్‌సింగ్, సీఈవో గాదె నాగయ్య, అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్, కొర్ర రాములు, ముక్తి సాంబశివరావు, భూక్యా సీతారాములు, అజ్మీర శివ పాల్గొన్నారు.

## కామేపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా భూక్యా




*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

కామేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా భూక్యా సీతారాములు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. పాతలింగాల గ్రామంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ, అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డిల సమక్షంలో సీతారాములు ఎన్నికైనట్లు ప్రకటిం చారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని, అందరు ఐక్యతతో పనిచేసి రాబోయే స్దానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కృషి చేయాలని గోపాలరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, వ నల్లమోతు లక్ష్మయ్య, దొడ్ల వేణు, ముక్తి సాంబశివరావు, బత్తుల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు ,మాజీ సర్పంచ్‌లు అజ్మీర రాందాసు నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, కొర్రా రాములు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దొడ్డిగర్ల సుందరం, బండి నర్సింహారావు, అజ్మీర పాపియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జెర్రిపోతుల అంజని ఎన్నిక

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఎన్నికైనారు. ఇటీవల జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రేస్ ఎన్నికలలో యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన జెర్రిపోతుల అంజని మంచి మెజార్టీతో విజయం సాధించారు. యువజన కాంగ్రేస్ నాయకుడుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జెర్రిపోతుల అంజని రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్కకు ముఖ్య అనుచరుడుగా మంచి పేరున్నది. గతంలో సిఎల్‌పి లీడర్‌గా మల్లు భట్టివిక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రలో జెర్రిపోతుల అంజని కూడా పాల్గొని వేలాది కిలోమీటర్‌లు పాదయాత్ర చేసారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చేందుకు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక ప్రజా ఉద్యమాలు, ఆంధోళనా కార్యక్రమాలలో యువజన కాంగ్రేస్ జిలా ప్రధాన కార్యదర్శి హోదాలో జెర్రిపోతుల అంజని ముందుడి ఉద్యమించారు. యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జెర్రిపోతుల అంజని గెలుపొందడం పట్ల పలువురు కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు తమ హర్షం ప్రకటిస్తూ అభినందించారు.

## మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడుగా యడవల్లి నాగరాజు ఎన్నిక

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడుగా పైనంపల్లి గ్రామంకు చెందిన యడవల్లి నాగరాజు ఎన్నికైనారు. ఇటీవల జరిగిన మండలయువజన కాంగ్రేస్ ఎన్నికలలో



నేలకొండపల్లి మండల యువజన కాంగ్రేస్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన యడవల్లి నాగరాజు ప్రత్యర్ధి పై 812 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నేలకొండపల్లి మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడుగా మంచి మెజార్టీతో గెలుపొందిన యడవల్లి నాగరాజును పలువురు కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు తమ హర్షం ప్రకటిస్తూ అభినందించారు.

## స్వల్ప భూప్రకంపనలతో భయకంపితులైన ప్రజలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంలో బుధవారం ఉదయం దాదాపు 7గంటల సమయంలో సుమారు రెండు సెకండ్ల పాటు స్వల్ప భూప్రకంపనులు జరిగాయి. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామంతో ప్రజలు ఆంధోళనతో బయకంపితులైరు. ఈ స్వల్ప ప్రకంపనలతో ఇళ్ళల్లో ఉన్న వివిద పనులలో నిమగ్నమైనవారందరు ఏమి జరుగుతుందో తెలియక ఒక్కఉదుటున వీధులలోకి పరుగు తీసారు. ఇళ్ళల్లోని టెబుళ్ళ పైన ఉన్న పళ్ళాలు, గ్లాసులు ఎవ్వరో విసిరి వేసినట్లుగా శబ్దం చేస్తూ నేలపై పడ్డాయని, ఇళ్ళ పై కోతులు దూకినట్లుగా ఇళ్ళల్లో శబ్దాలు రావడం వినిపించిందని పలువురు గ్రామస్తులు చెప్పారు. ఈ స్వల్ప భూప్రకంపనల వలన గ్రామంలో పలు కూడళ్ళల్లో ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. అలాగే, మండలం లోని కొన్ని గ్రామాలలో ఈ స్వల్ప భూప్రకంపనలు జరిగినట్లు తెల్సింది.

## యూత్ కాంగ్రెస్ రిజల్ట్ విడుద ల

*ముదిగొండ ప్రభాతవార్త 4:*



ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఫలితాలు బుధవారం నాడు విడుదల చేశారు ముదిగొండ మండల అధ్యక్షుడిగా దొంతగాణి నాగరాజు గౌడ్ గెలుపొందాడు. ఉపాధ్యక్షులుగా కొండూరు రామాంజనేయులు, పల్లపాటి మహేష్, జెట్టి వినోద్, ఓపెన్ జనరల్ సెక్రటరీగా తోటమల్ల ఉదయ్ రాజుసెక్రెటరీలుగా బొంత నాగరాజు ,బెందు లక్ష్మణ్ గౌడ్, పరికపల్లి గోపినాథ్, మామిడాల అనిల్ కుమార్ లు గెలుపొందారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సుజాతనగర్, జనవరి 4 - ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ధాన్యంకొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ఆరబెట్టుకున్న రైతులతో మాట్లాడుతూ ధాన్యం బాగఆరబెట్టుకుని తెమ శాతం 17 లోపు వచ్చిన తర్వాతనే తూర్పాల పట్టాలని రైతులకి తగు సూచనలు చేశారు. ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మీ మద్దతు ధరను పొందాలని, తప్పని సరిగా నిబంధనల ప్రక్నార ధాన్యం యొక్క తేమ శాతం 17 లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు చేపలు పెంచాలి అని మునగ సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని, మునగ సాగు కొరకు రైతులు ముందుకు రావాలని కోరినారు, వరి ధాన్యం బోనస్ పై ఎటువంటి అపోహాలు వద్దని బోనస్ రైతుల ఖాతలో జమచేస్తూమాని తెలియజేసారు, సొసైటీ సిబ్బంది రైతులకి ఇబ్బందిలేకుండ ధాన్యం కొనుగోలు నిర్వహించాలని, ఎప్పటి లారిలను అప్పుడె ఆన్ లైన్ చేసి రైతుల ఖాతలో వెంటనే డబ్బులు జమ ఆయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారిచేసినారు. ఈ కార్యక్రమాల్లో డీఎస్సీవో రుక్మిణిదేవి, డీఎం సివిల్ త్రీనాథ్ బాబు, మండల వ్యవసాయ అధికరి జి నర్మద, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో బి భారతి, డీటీ ఉమామాహేశ్వర రావు, సినయర్ అసిస్టెంట్ తోలెం బాబు, మానిటరింగ్ అధికారి జయశ్రీ సుజాతనగర్ ఎస్సై మాలోతు రామాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్, నరసింహా, ప్రనుష, సొసైటీ సీఈవో సారయ్య, సొసైటీ ఇంచార్జి సైదులు, శివ రైతులు నల్లగోపు పుల్లయ్య, కటికనేని సూధాకర్ రావు, వడుగు శ్రీను, భూక్య రమేష్, లావుద్య దేవిసింగ్, షేక్ బాడె బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు





**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4 - ప్రభాతవార్త:** ఐ డి ఓ సి కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని ఆమె అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఉపాధి హామీ పథకం ద్వారా దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన జాబ్ కార్డు ద్వారా పని దినాలు కల్పిస్తున్నామన్నారు. దివ్యాంగులకు తేలికపాటి పనులు కేటాయించడం, గ్రామానికి దగ్గరగా అత్యధికంగా పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. 2023- 24 సంవత్స రానికి గాను జిల్లాలో సుమారు 3000 మందికి 35 వేల పని దినాలు దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. క్రైస్తవ సంబంధం లేకుండా అర్హులైన అందరికీ సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లేనినా మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులకు ఉన్నతమైన హోదా కల్పించుటకు వారిని వివాహం చేసుకునేలాగా అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వినికిడి యంత్రాలు, లాప్టాప్ లు, ఫోన్లు అందజేస్తుందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఓబి ఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైనయంత్ర పరికరాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఎకనామికల్ రిహాబిటేషన్ పథకం క్రింద 2022 23,2023 24 సంవత్స రానికి గాను జిల్లాలో 56 మందికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్లు బహుకరణ మరియు దివ్యాంగుల అభివృద్ధికి కృషిచేసిన అసోసియేషన్ సభ్యులు మరియు ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు మరియు ఉద్యోగస్తులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా అభివృద్ధి

**- ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో పినపాక ఎమ్మెల్యే పాయం**

**- మణుగూరు అర్బన్‌పార్కులో వాచ్‌టవర్ ప్రారంభం**





**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 04 :** ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలంద రూ సుఖసంతోషాల తో ఉన్నారని, మరోఏడాదిలో దేశం గర్వించే విధంగా రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం అర్బన్‌పార్కులో నూతనంగా నిర్మించిన వాచ్‌టవర్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి సంవత్స రకాలం పూర్తైన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగానే అటవీశాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాచ్‌టవర్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. పదేళ్ల పాలించిన బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్‌మక్సూద్ మోయిద్దీన్, ఎఫ్‌ఆర్‌వో ఉపేందర్, సురేష్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఫారెస్టు సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను నోటిసు బోర్డులో ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4 - ప్రభాతవార్త** డిసెంబర్ 5 సాయంత్రంలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు. బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక మరియు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు తాసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియ కు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని, దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారులు ఫోటో మరియు ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోఅందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## సర్కారు సంఘాలతో సమస్యలు పరిష్కారం కావు

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 04:** సర్కారు సంఘాలతో కార్మికుల సమస్యలు పరిష్కారంకావని, కేవలం కార్మికుల కోసం పోరాడే ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ తోనే సాధ్యమని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా మణుగూరుఓసీ వద్ద నిర్వహించిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. గత నెల 28న మేనేజ్‌మెంటుతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించడం జరిగిందని ఈసమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. మైనింగ్, టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్‌ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయిమెంట్ ఇవ్వడానికి మేనేజ్‌మెంటతో అంగీకారం కుదిరిందన్నారు. డిస్మిస్ అయిన జేఎంఈటీలను అందరినీ తిరిగి తీసుకోవడానికి, ప్రైవేటు వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను క్వాలిటీ, క్వాంటిటీ పెంచి కాంట్రాక్టు కార్మికులకు కూడా క్యాంటీన్ సౌకర్యం కల్పించడం కంపెనీ క్యాంటీన్ల నిర్వహణ చేయడానికి అంగీకారం కుదిరిందన్నారు. సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సమస్యలపై చర్చించి అనేక సమస్యలను పరిష్కరించేలా యాజమాన్యంతో అగ్రిమెంటు చేసుకోవడం జరిగిందన్నారు. నిలిచిపోయిన స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తుంటే కొన్ని సంఘాలు ఏఐటీయూసీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. తప్పుడు ప్రచారాలతో కార్మికులను తప్పుదోవ పట్టించే సంఘాల మాటలు నమ్మవద్దన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు మల్లెల వెంకటరామనర్స య్య, ఆవుల నాగరాజు, సాయిప్రకాష్, చారీ, దాట్ల సందీప్, సుధాకర్, రమేష్, త్రినాధ్, శంకర్, వీఆర్‌ఎంరెడ్డి, పరమేష్, బిచ్చు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందినమ్మ జన్మదిన వేడుకలు

**బోనకల్: ప్రభాతవార్త,,**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కమల్లు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల కేంద్రంలో బుధవారం నాడు కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ , సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లుల సంయుక్త ఆధ్వర్యంలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో మరియు ఖమ్మం బోనకల్ కూడలి లో భారీ అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు సేవా కార్యక్రమాలు



చేస్తూ, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటూ మా అందరికీ తల్లి సమానురాలైన నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అత్యంత సంతోషంగా ఉందని, ఈరోజు మా అందరికీ పండుగ రోజుని, ప్రస్తుత తరానికి తనొక స్పూర్తిదాయక నాయకురాలని, మమ్మల్ని అందరినీ నడిపించేటప్పుడు తను ఒక తల్లివి. మమ్మల్ని అందరినీ ప్రేమించేటప్పుడు తను ఒక తల్లివి అని ప్రజలందరూ చెప్పడం వారి పట్ల ప్రేమ, ఔదార్యాన్ని తెలియజేస్తుంది అన్నారు.రాబోయే రోజుల్లో వారు మరింత చురుకుగా అత్యంత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల కోసం పోరాటానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీను, మాజీ సర్పంచ్ సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భద్ర నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, భట్టి,నందినమ్మ అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకుల విఫలం

**బోనకల్. ప్రభాతవార్త,,**

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి బండి పద్మ ఆరోపించారు. నవంబర్ 25 న హింసాత్మక వ్యతిరేక దినోత్సవం నుంచి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింసకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐద్వా మండల నాయకురాలు తెల్లాకుల రజిని అధ్యక్షతన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన బుధవారం సెమినార్లు నిర్వహించారు. ఈ సెమినార్ లలో బుగ్గవీటి సరళ, బండి పద్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై పెద్ద సంఖ్యలో లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలను సైతం అత్యాచారం చేసి హత్య చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందిస్తున్నారని, ఆ తర్వాత. పోరాడుతున్నామని పాలకులు డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఆచరణలో మాత్రం కనిపించడం లేదని విమర్శించారు. సమాజంలో



ఇంకా మహిళలపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా చట్టాలు ఉన్నప్పటికీ పాలకుల వాటిని సమర్థవంతంగా అమలు చేయకపోవడం వల్లే మానవ మృగాలు మహిళలపై దాడులకు తెగబడుతూ, రెచ్చిపోతున్నారని విమర్శించారు. పాలకులు మారుతున్నారే తప్ప మహిళలు రాతల మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలకు, హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షలు విధించకపోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా యన్నారు. కొన్ని సందర్భాలలో మహిళలు రాత్రి సమయంలో బయటకు వచ్చే పరిస్థితులు కూడా కనిపించని విధంగా పాలకులతో పాటు కోర్టులు కూడా మహిళలపై వేధింపులకు, దాడులకు, హత్యలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు వేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన మహిళలకు . సమాజం కూడా మహిళలను ఒక ఆట బొమ్మలాగా చూస్తుందని, దీని ఫలితంగా మహిళలకు సరైన గౌరవం, గుర్తింపు లభించడం లేదన్నారు. చివరకు ప్రభుత్వ కార్యాలయాలలో కూడా మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సెమినార్లలో కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నల్లని శ్రీ, కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇస్లావత్ సక్కుబాయి, ఐద్వా నాయకురాళ్లు గుద్దురి ఉమ, నల్లమోతు వాణి, వెంకటరమణ, ఉప్పర నవ్య, కూచిపూడి అనసూర్య, కూచిపూడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.మహిళల హక్కుల కోసం పోరాడేది ఐద్వానే: ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ మహిళల హక్కుల కోసం నిత్యం పోరాడేది ఐద్వానేనని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ సమావేశం నల్లమోతు వాణి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐద్వా మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో ఐద్వా తమ పాత్ర నిర్వహిస్తుంద న్నారు. సమస్యల పరిష్కారం కోసం మహిళలు పోరాటాలలోకి రాకపోతే పురుష సమాజం ఇంకా అనగ తొక్కుతూనే ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత నాయకురాళ్లు తెల్లాకుల రజిని, గుద్దురి ఉమ, కూచిపూడి అనసూర్య, ఉప్పర నవ్య, కూచిపూడి నాగమణి పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ఏజెండా

**కారేపల్లి, డిసెంబర్ 4 : ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా బుధవారం కారేపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా యావత్ పాలకవర్గం మొత్తం ఏ రోజు కూడా అధికార దర్పాన్ని ప్రదర్శించకుండా ప్రజలతో మమేకమవుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురాంరెడ్డి నేతృత్వంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నారు అన్నారు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కంటే ఎకరాకు 500 రూపాయలు బోనస్ అందజేయడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు మహి ళల కు ఉచిత బస్ సౌకర్యం 500 రూపాయలకు సిలిండర్ గ్యాస్ లాంటి పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురైన సందర్భాలు ఉన్నాయని, వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అంబులెన్స్ యొక్క ఆవశ్యకతను ప్రభుత్వానికి వివరించి కారేపల్లి వైద్యశాలకు 108 వాహనాన్ని మంజూ రు చేయించారన్నారు. పేద విద్యార్థులందరికీ కోసం వైరా కేంద్రంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తీసుకుని వచ్చారన్నారు. మండల వ్యాప్తంగా రైతులందరికీ ఇటీవల విడుదల చేసిన జాబితాలో రుణమాఫీ అయిందన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గం, మండ లం రాందాస్ నాయక్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నడూ లేని అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు సురేందర్ మనియర్, బానోతు హిరాలాల్, మేదరి టోని, గుగులోతు బీముడు, అడ్డగోడ ఐలయ్య, పోల గాని శ్రీను, కడియాల సుధాకర్, ఎండి అనీఫ్, ఎండి యాకూబ్ అలీ, తాజుద్దీన్, శంషుద్దీన్, మజీద్ పాషా, భూక్యా రంజిత్, చందర్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు

## మండలంలో భూప్రకంపనంతో భయకంపితులైన ప్రజలు

**కారేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో బుధవారం ఉదయం భూప్రకంపనం రావడంతో మండల ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఉదయం 7 గంటల 26 నిమిషాల సమయంలో మండల వ్యాప్తంగా కొన్ని సెకండ్ల పాటు భూమి కనిపించడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. మండల పరిధిలోని మాదారం గ్రామానికి సమీపంలో విశాఖపట్నం డోలమైట్ ఓపెన్ కాస్ట్ మైన్ ఉండడంతో బ్లాస్టింగ్ ప్రభావమేనని స్థానిక గ్రామస్తులు భావించారు. అయితే చివరకు భూప్రకంపన ప్రభావమేనని ప్రజలు గుర్తించారు. ఇంటి పైకప్పు రేకులు ఇళ్లకు ఏర్పాటు చేసిన డ్రిల్లు కొన్ని సెకన్ల పాటు కదిలాయి.. ఒకవైపు వర్షాలు, చలితో ప్రజలు బయటకు వచ్చేందుకు నానా అవస్థలు పడుతుంటే.. మరోవైపు భూకంపంతో బయటకు పరుగులు పెట్టాల్సి వచ్చిందని ప్రజలు. అభిప్రాయపడుతున్నారు కాగా.. రాష్ట్రవ్యాప్తంగా భూకంపం రిక్టర్ స్కేల్ పై 5.3 ఐదు పాయింట్ మూడు సెకండ్లు భూమి కంపించినట్లు అధికారికంగా సమాచారం. వెలువడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు

## మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక మార్గం ఒక్కటే

**కారేపల్లి, డిసెంబర్ 4: ప్రభాతవార్త**



ప్రతినిత్యం మనిషి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో మానసిక ప్రశాంతత కేవలం ఆధ్యాత్మిక మార్గం ద్వారానే చేకూరుతుందనిదీంతోనే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. గురువారం కారేపల్లి లోని సాయిబాబా ఆలయం వద్ద మకర జ్యోతి అయ్యప్ప స్వామి మాలదారుల అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గురు స్వాములు సిఐ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు లతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైనందిన కార్యక్రమాల్లో మనిషి నిమగ్నమైనప్పుడు మానసిక ప్రశాంత అవసరమని ఇది కేవలం ఆధ్యాత్మికత మార్గం ద్వారానే సాధ్యమవుతుందని అన్నిటికన్నా గొప్పదని, ఆమార్గంలో పయనించడంతో వ్యక్తిగతంగా, సామాజికపరంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండలం రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో దీక్ష చేపట్టి మకర జ్యోతి మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మంచి నిర్ణయం అన్నారు. ఇతర స్వాములకు సైతం మధ్యాహ్న సమయంలో భిక్షకు అవకాశం కల్పించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇలాగే మాల అనంతరం ఆధ్యాత్మిక, సహృద్భావ సోదర వాతావరణం పెంపొందించుకొని జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గురుస్వాములు శాలువాతో ఇరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గొడుగు శ్రీనివాస్, బాలకృష్ణ, బొల్ల కొమరయ్య, సతీష్, గొడుగు నాగేశ్వరరావు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నంబూరి వారింట పెళ్లి సందడి

**వైరా, డిసెంబర్04,ప్రభాతవార్త:**

వైరా లయన్స్ క్లబ్ సభ్యులు నంబూరు రామారావు, శ్రీదేవి దంపతుల కుమార్తె రాగ సృజనకు ఈ నెల6వ తారీఖు శుక్రవారం రాఁరతి 1.30 గంటలకు శ్రీహర్షతో పెళ్లి సందర్భంగా బుధవారం పెళ్లికూతురు చేసి మంగళస్నానం నిర్వహించారు. మంగళస్నానం ప్రత్యేకతను ఆచార్యులు వివరించారు. మంగళస్నానం అనేది దక్షిణ భారత వివాహాల్లో నిర్వహించబడే ఒక ఆచారం అని దీని అర్థం శుద్ధి చేసి మంగళస్నానం చేయిస్తారని పసుపు కుంకుమ గంధం కలిపి వధువు ముఖానికి వ్రాసి జుట్టుకు నూనె వ్రాసి స్త్రీలు పుణ్యస్నానం చేస్తారని ఈ ఆచారం వరుడు కోసం అతని సంబంధిత ఇంటిలో కూడా నిర్వహిసాఁతరని సంపన్నమైన వైవాహిక జీవితం కోసం అన్ని మలినాలను శుద్ధితో కొత్త జీవితాన్ని ప్రారంభించడం ప్రధానం ఆలోచనని తెలిపారు. జీవితంలోని అన్ని ప్రతికూలతను కడగటం, కొత్తగా ప్రారంభించడం ప్రధాన ఆలోచనని తెలిపారు. ఏదైనా పెళ్లి శుభకార్యాల్లో మనసుకు చాలా ఒత్తిడికి లోనవుతుందని మంగళస్నానాలతో మనసును శాంతం కలిగించడమే మంగళస్నానం లక్ష్యమని పురోహితులు వివరించారు. అనంతరం స్వగృహంలో ఇంటిని అలంకరించి మంగళస్నానం కోసం అందమైన వాతావరణంలో సృష్టించి అద్భుతమైన డెకరేషన్ రూపొందించారు. ముందుగా తల్లిదండ్రులు నంబూరు రామారావు, శ్రీదేవి దంపతులు మంగళస్నానం చేయించారు. అనంతరం బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ముహూర్త సమయానికి మంగళస్నానాలు నిర్వహించారు. ఆటపాటలతో సంగీత కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం పెద్దలు అతిథులు పెళ్లికూతురు రాగ సృజనకు అభినందనలు ఆశీస్సులు అందజేశారు.

### మధిర ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణకు రూ.10 కోట్లు

# అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రతిపాదనలు

## కొత్త బస్సులతోపాటు సుదూర ప్రాంతాలకు సర్వీసులు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలకు ప్రతిపాదనలు

*మధిర డిసెంబర్ 4 ప్రభాతవార్త*

మధిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అడుగులేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ఆర్టీసీ డిపో బస్టాండ్ ఆధునికరణ చర్యలకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ అధికార యంత్రాంగం ద్వారా అందిన సమాచారం మేరకు రూ. 10 కోట్ల అంచనా తో ఆర్టీసీ బస్టాండ్ ను పూర్తిస్థాయిలో ఆధునీకరించే విధంగా అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఎన్నికల హామీలో భాగంగా ఉప ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన అనంతరం మధిర పట్టణ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై తనకున్న ఆలోచనలకు తోడుగా ప్రజల నుండి అఖిలపక్ష నాయకుల నుండి అభిప్రాయం సేకరించిన ఆయన ఈ మేరకు మధిర ఆర్టీసీ డిపో పై దృష్టి సారించారు. ఈ క్రమంలో కొత్తగా డిపో పరిధిలో బస్సులను కేటాయించాలని, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న మధిర డిపో నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ముఖ్య నగరాలను అనుసంధానం చేస్తూ



సర్వీసులను నడపాలని ఆయన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించి ఆ దిశగా ఆర్టీసీ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలతో కూడిన నివేదికలు అందజేయాలని ఆదేశించినట్లు సమాచారం. అలాగే మధిర ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న రెండున్నర ఎకరాల ఖాళీ స్థలాలన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్న దిశగా ఆ ప్రదేశంలో వ్యాపార సముదాయాలు లేదా కళ్యాణ మండప నిర్మాణం ఇతర ఆదాయ పునరులను ఆర్టీసీకి సమకూర్చే విధంగా చేపట్టాల్సిన పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందజేయాలని ఆదేశించినట్లు తెలిసింది. కాగా, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుకు రూ.4.33 కోట్లు,ప్రహరీ నిర్మాణానికిరూ.12.24 లక్షలు,సీసీ రోడ్డు: రూ.1.01 కోట్లు గ్రౌండ్ మొత్తం గ్రావెల్తో నింపి ఎత్తుపెంచేందుకు: రూ.18.55 లక్షలు నీటిసరఫరా, శానిటరీ, ఇతర సౌకర్యాలకు గాను రూ.32.49 లక్షలు హెక్టా ట్రాన్స్ఫార్మర్: రూ.30 లక్షలు, విద్యుదీకరణ: రూ.43.33 లక్షలు సెప్టిక్ ట్యాంక్: రూ.8 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ క్రమంలోనే ఆధునికీకరణ పనులను చేపట్టే క్రమంలో తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు: కు గాను రూ.10 లక్షలు ప్రస్తుత సముదాయం తొలగించేందుకు రూ.15 లక్షలు ఇతర అవసరాలు మౌలిక సదుపాయాల కల్పనకు గాను మరో 50 లక్షల రూపాయలను చూపుతూ అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలకు ఏ క్షణంలోనైనా ఆమోదం లభించే అవకాశం ఉండగా నిధుల మంజూరు ప్రకటన తక్షణమే టెండర్ ప్రక్రియను ప్రారంభించి పనులు వేగవంతంగా నిర్వహించేందుకు గాను ఆర్టీసీ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం





*మధిర డిసెంబర్ 4 ప్రభాతవార్త*

పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామికి బుధవారం స్థానిక వైరా నదిలో భక్తుల కోలాహలం మధ్య ఆరట్టు ఉత్సవం( నదీ స్నానం ) ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు స్వామివారి నదీ స్నానంతో ముగిశాయి. స్వామివారి ఆలయం వద్ద నుండి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో భక్తుల కోలాహలం మధ్య స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని వైరా నది వద్దకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి నదీ స్నానమాచరించారు. స్వామి వారితో పాటు మాలదారులు భక్తులు నది స్నానం ఆచరించారు. మంగళవారం భారీ ఎత్తున జరిగిన పల్లివేట గ్రామోత్సవం అనంతరం ఆలయ మంటపంలో ఉంచిన స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అయ్యప్ప మాలదారులు భక్తులు నదీ స్నానానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. నది వద్ద స్వామివారికి పసుపు, కుంకుమలతో అభిషేకం నిర్వహించి మహిళలకు పసుపు, కుంకుమలను అందజేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు రోజున ఉదయం పూట శివేలీ ప్రదక్షణ, రాత్రి పడి భజన కార్యక్రమాన్ని తాళ్లూరి అప్పారావు దంపతులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురు స్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, పాసిగంటి గాంధీ, కుంద పుల్లారావు, మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటిన నందిని జన్మదిన వేడుకలు

### పోటీలు పడి కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు

*మధిర డిసెంబర్ 4 ప్రభాతవార్త*

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు బుధవారం మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ ఆధ్వర్యంలో ప్రధానంగా నిర్వహించిన కార్యక్రమాలలో కేకులు కట్ చేసి పార్టీ శ్రేణులు,పార్టీ ముఖ్య నాయకులు స్వీట్లు పంచారు. అలాగే స్థానికంగా ఉన్న అనాధ శరణాలయాల్లో నందిని విక్రమార్క పేరు మీద, వినాయక వెంకటేశ్వర



స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అలాగే ప్రతి నాయకుడు వారి వారి స్థాయిలను బట్టి ఆయా ప్రాంతాల్లో నందిని జన్మదిన వేడుకలను నిర్వహించారు. వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించినప్పటికి, ప్రతి కార్యక్రమానికి నాయకులందరూ పాల్గొనడం కనిపించింది.

## పశువుల అపహరణకు యత్నం

### నిందితున్ని పట్టుకొని పోలీసులకు అప్పగించిన రైతు

*మధిర డిసెంబర్ 4 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఆత్కూరు గ్రామం శివారులో రైతు పెరట్లో కట్టేసి ఉంచిన ఎద్దులను అపహరించుకుని తరలించుకుని వెళ్తున్న నిందితున్ని గుర్తించిన రైతు అతని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి రైతు ముళ్ళ రవి తెలిపిన వివరాల మేరకు. తమ పెరట్లో ఎద్దులతో పాటు ఆవులను దూడలను కట్టి ఉంచినట్లు తెలిపారు. నిందితుడు తొలి విడతలు రెండు ఆవులను తోడుకొని ఊరు చివరలో కట్టువేసినట్లు, మరో ప్రయత్నంలో దూడలను తరలించేందుకు వచ్చి వాటిని తీసుకుపోతున్న క్రమంలో సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా గుర్తించిన తాము అతన్ని అడ్డుకొని స్థానికులు సహకారంతో పోలీసులకు సమాచారం అందించి నట్లు తెలిపాడు. నిందితునితోపాటు మరో ముగ్గురు వ్యక్తులు వాహనంతో సహా గ్రామానికి వచ్చినట్లు వీరిని గుర్తించిన వారు తెలిపినట్లు రైతు వెల్లడించడం గమనార్హం. నిందితున్ని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు అతన్ని విచారిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండల పరిధిలో పశువులు మేకలు, గొర్రెల మందల నుండి వాటిని అపహరించుకుని వెళ్లే బ్యాచిలు సంచరిస్తున్నట్లు, ఇటీవల దేశనేనిపాలెంలో ఏడు గొర్రె పొట్టేలను అపహరించకపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు అందినట్లు తెలిసింది.

## కామేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొడ్డ వేణు



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పండితాపురం గ్రామానికి చెందిన దొడ్డ వేణు ఎన్నికైయ్యారు.ఇటీవల జరిగిన ఆ సంఘం అంతర్గత ఎన్నికలలో 1000 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి విలేకరులకు బుధవారం తెలిపారు.యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా పండితాపురం గ్రామానికి చెందిన బత్తుల వీరబాబు, గోవింద్రాల గ్రామానికి చెందిన ఆలోత్ మోహన్‌లు ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా వేణును పాతలింగాలలో రాష్ట్ర ఆగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్,అభినందించారు.

## కామేపల్లిలో భూ ప్రకంపన

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా బుధవారం ఉదయం 7:30గంటలకు భూ ప్రకంపన జరిగింది.మండల కేంద్రమైన కామేపల్లితోపాటు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో 4సెకన్ల పాటు భూమి కదిలినట్లు మండల వాసులు తెలిపారు.కామేపల్లి తాజా మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ భూ ప్రకంపనతో కింద పడిపోయాడు.కొద్ది నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చారు.భూమి ఒక్కసారిగా కదలడంతో భయాందోళనకు గురై ఆయన పడిపోవడం జరిగింది.పలువురి ఇండ్లపై ఉన్న రేకులు సైతం భూ ప్రకంపనతో కదలడంతో శబ్దం చోటు చేసుకుంది.దీంతో వారు భయంతో పరుగులు తీశారు.కాగా భూ ప్రకంపన తీవ్రత తక్కువగా ఉండడంతో ప్రజలందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# విద్యార్ధులకు ఇంగ్లీష్,గణితం పై మక్కువ పెంచాలి

## ఉపాధ్యాయులు అర్ధమయ్యే రీతిలో బోధన చేయాలి

## ఐటిడిఏ పిఓ బి.రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం బీఈడీ కళాశాలలో వేదిక్ గణితం బుక్ లెట్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా 3,4,5 వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులుభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు గురించి తెలియజేయడమే కాక ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకుండా చూడాలని, ప్రస్తుతం బేసిక్స్ పై



ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక్ గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని, అందుకు ఆశ్రమపాఠశాలలోని సహచర ఉపాధ్యాయుల సహకారం కూడా తీసుకోవాలని, ఏ పిల్లలైతే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వేదిక్ గణితం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లలు తప్పనిసరిగా గణితము, ఇంగ్లీషు పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలిగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని, కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించింది హోంవర్క్ ద్వారా పిల్లల చేత రాయించుకొని చూడాలని ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు గణితం పట్ల రాయడం చదవడం సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ పుస్తకం అన్ని పాఠశాలలకు సరఫరా చేసి దానిలోని అంశాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం వేదిక్ గణితం డైరెక్టర్ మురా హరి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 22 ఇన్స్టిట్యూషన్లలో ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాల్లో ఆరవ తరగతి నుండి పిల్లలకు నిర్వహించడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 12 మంది వేదిక్ గణితం ఉపాధ్యాయులు మరియు ఇద్దరు మానిటరింగ్ చేసుకుంటూ మూడు నెలల పాటు గణిత శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలు పిల్లలకి అర్థం అయ్యే రీతిలో బోధించడం జరుగుతుందని, చాలామంది విద్యార్థులలో భయం అనేది పోయి లెక్కలు టెస్టులు పెట్టగా 100 శాతం మంది పిల్లలు పరీక్షలు బాగా రాశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి విజయలక్ష్మి, వేదిక్ మ్యాథ్స్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అనుముల నిహారిక, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు,వేదిక్ గణితం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ పక్కిలో చేజింగ్ గంజాయి తరలిస్తున్న కారు పట్టివేత

దుమ్ముగూడెం,ప్రభాతవార్త,



గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లను సినీ పక్కిలో చేజింగ్ చేసి పట్టుకున్న సంఘటన దుమ్ముగూడెం మండలంలో బుధవారం ఉదయం జరిగింది కొంతమంది స్మగ్లర్లు అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి వాహనం తో ఇల్లందు వైపుగా తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులకు సమాచారం అందింది దీంతో ఇల్లందు నుండి ఆ వాహనాన్ని పట్టుకోడానికి వారు ప్రయత్నించగా స్మగ్లర్లు పోలీసులను తప్పించుకుంటూ దుమ్ముగూడెం మండలం వైపుకు వచ్చారు మండల పరిధిలోని లక్ష్మీనగరం ములకపాడు గ్రామాల మధ్య ఆ వాహనాన్ని పోలీస్ అధికారులు చాకచక్యంగాచేజింగ్ చేసి పట్టుకున్నారు వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు స్మగ్లర్లు పరారవ్వగా డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు ఆ వాహనంలో గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు డ్రైవర్ తో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకొని ఇల్లందు తరలించి నట్లు సమాచారం పరారైన మరో ముగ్గురు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# బి ఎస్ పి సీనియర్ నాయకుడుపై ఆరోపణలు తగదు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త

భద్రాచలం డివిజన్ బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు విసంపల్లి నరసింహారావు పై కొందరు చేసిన అసత్య ఆరోపణలు మంచిది కాదని దుమ్ముగూడెం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు గత 30 సంవత్సరాలుగా భద్రాచలం డివిజన్ లోని బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడు నరసింహారావు అని ఆయన అన్నారు లేనిపోని ఆరోపణలు చేసిన వారిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు చౌకుబారు విమర్శలు వల్ల పార్టీకి నష్టం కలుగుతుంది తప్ప లాభం లేదని ఆయన తెలిపారు

# తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్లు విడుదల

దుమ్ముగూడెం ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్లను దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు సీతానగరం సెక్టార్ అధ్యక్షుడు దనగం వంశీ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో ఈ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు నిర్ణయాత్మకమైన రాజ్యాధికారం సాధన కోసం డాక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపుతో వాడవాడలా తెలంగాణ భరోసా సభకు ప్రజలు హాజరయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు మే నెలలో జరిగే ఈ సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్లసింహాద్రి కొప్పుల నారాయణ నాయకులు పోడుతూరి రవీంద్ర ప్రసాద్ కనుకు సాగర్ శివాజీ పలువురు బిఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నరసాపురం పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

**దుమ్ముగూడెం.ప్రభాతవార్త** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరిగాయి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి వైద్యులు తగు సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం ను వైద్యులు పరిశీలించారు మెనూ ప్రకారంగా అందుతున్న భోజనం పై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే డబ్బులు బెడ్ రూమ్‌లను కేటాయించాలి

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ పిలుపుమేరకు హాజరైనటువంటి డబుల్ బెడ్ రూమ్ ఆశావాహులతో భద్రాచలంలోని తెలంగాణ హరిత హోటల్ లో మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాచలంలో ఇవ్వబోయే డబుల్ బెడ్ రూమ్ విషయంలో ప్రజలకు ఏ నిబంధన మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నారని వివరాలు తెలియజేయాలని కోరారు.ఇక్కడ ఎంతో కాలం నుంచి తరతరాలుగా జీవిస్తున్నటువంటి పేదలు వారి పిల్లలు ఉన్నారని,మొదటగా వారిని గుర్తించాలని, వలస వచ్చిన ఎంతో మంది ఉన్నారని,వారికి ఈ ఏరియాలో ఆధార్ కార్డు మార్చకూడదని , అలాగే వారికి డబల్ బెడ్ రూమ్లు ఇల్లు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు.కరకట్ట పైన ఇళ్ల నిర్మాణం చేస్తే అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేసిన వారి పైన చర్య తీసుకోకుండా వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అధికారులు చూడటనీ భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం ఖండిస్తుందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏ నియమ నిబంధన ప్రకారం భర్తీ చేస్తున్నారో ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతినిధులు చెప్పాలని,గ్రామసభ సాటింపు వేసి ఊరు ప్రజలందరికీ పిలిచి ఊరు ప్రజల సమక్షంలో నిబంధనలు తెలిపి భద్రాచలంలో పుట్టిన అర్హులైన పేదను గుర్తించి ఇంతకుముందు ఇంటి స్థలం ఇందిరమ్మ పథకం ఇల్లు పొందని వారిని గుర్తించి ఆ పేదలందరికీ కూడా ఒక యూనిట్ గా చేసి వారి సంబంధించిన పేర్లను లక్కీ డిప్ ద్వారా గ్రామ సభలో నిర్ధారణ చేసి లబ్ధిదారులను నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ అధ్యక్షతన జరగగా మహిళా అధ్యక్షురాలు నక్క రత్నకుమారి, కార్యదర్శి శాంత కుమార్, కోఆర్డినేటర్ శివ, ఇస్రం రమేష్ బాబు, శ్రీనివాస్, వీరమని, అన్నకుమారి, కళ్యాణి,భవాని, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం పి హెచ్ సికి కూలర్లు అందజేత

దుమ్ముగూడెం,ప్రభాతవార్త



దుమ్ముగూడెం మండలానికి చెందిన యువత ఆధ్వర్యంలో దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి కి రెండు కూలర్లను అందించారు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులకు సౌకర్యంగా ఉండేందుకు సుమారు 7వేల రూపాయలు విలువచేసే రెండు కూలర్లను అందించారు ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు ఆసుపత్రికి కూలర్లు అందించిన యువకులను డాక్టర్ అభినందించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సుమన్ వెంకటేశ్వరరావు చంద్రశేఖర్ తెల్లం హరికృష్ణ రఘు గొట్టేటి రవి కారం రమేష్ తదితర యువకులు పాల్గొన్నారు .

# చిన్న అరుణాచల క్షేత్రంలో హుండీ లెక్కింపు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం లో హుండీ లెక్కింపు జరిగింది కార్తీక మాసం పురస్కరించుకొని దేవాలయానికి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు హుండీలో వేసిన విరాళాలు ఆలయ వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి ఆధ్వర్యంలో లెక్కించారు కార్తీక మాసం లో 1.76.700 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు హుండీలో వచ్చిన సొమ్మును ఆలయ ట్రస్టులో జమ చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో శివ నాగస్వామి తెలిపారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న సేవా సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.